DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER RECORDS

బంగ్లా అమ్మకము

కాచిగూడ స్టేషను రోడ్డులో ప్రభాత్ టాకీసు సమీపమున గల ఇల్లు నెం. 3-4-230 రెండంతస్తుల బంగ్లా అమ్మకమునకు గలదు. అన్ని విధములైన నవీన సౌకర్యములుగలిగి, కేంద్రమధ్యవున్నది. కావలసినవారు సంప్రదించండి.

జి. డి. పిసోల్కర్
1811, శుక్రవారిగూడ. హైదరాబాద్-(ద)

సంపుటం 11 సంచిక 318

స్థాపితం 1925 రిజిస్టరు నంబరు 45

గోలకొండపత్రిక

1—12—1958 హైదరాబాద్ సోమవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు
7 నయా పైసలు

తుకెర్‌గ్రాంలో పాక్ పతాకం తొలగింపు

కరీంగంజ్, నవం 30

మూడు రోజుల క్రితం తుకెర్‌గ్రాం గ్రామంలో ఎగురవేయబడిన పాకిస్థానీ పతాకం నిన్న తొలగించబడినట్లు యిక్కడి అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. తూర్పు పాకిస్థాన్ సరిహద్దులో గల కాచార్ జిల్లా (అస్సాం) లోని యీ గ్రామాన్ని రెండు మాసాల క్రితం పాకిస్థాన్ సైనికులు ఆక్రమించుకొన్నారు. నవంబర్ 1 న హఠాత్తుగా సూర్మానదీ సరిహద్దులోని సంయుక్త సర్వే ప్రథమ దశ పూర్తయింది. నెహ్రూ-నూన్ ఒప్పందం మేరకు యీ సర్వే జరిగింది.

1—12—1958 హైదరాబాద్ సోమవారం

సోషలిస్టు సమాజస్థాపనకు అంతకు మించిన శక్తితో కృషిచేయాలి

భారత ప్రజలకు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ విజ్ఞప్తి

శాస్త్రీయ విజ్ఞానం, ఆధ్యాత్మిక స్వభావాలకు వివాహం జరగాలని సూచన

అంతర్జాతీయ చిక్కుల పరిష్కారానికి అదేమార్గం

కలకత్తా, నవం 30

జాతీయాభివృద్ధి పథకాలను అమలు జరిపి, సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పడానికి ప్రజలు క్రమశిక్షణతో కష్టించి పనిచేయాలనీ, ఐక్యంగా ఉండాలనీ నేడు ఢిల్లీనుండి యిక్కడికి వచ్చిన ప్రధాని నెహ్రూ ఉద్బోధించారు.

ప్రముఖ శిల్పి దేవీప్రసాద్ రాయ్ చౌదరి తయారుచేసిన గాంధీజీ పెద్ద కంచు విగ్రహాన్ని ఎర్రకోట మైదానంలో నాల్గు లక్షల ప్రజలముందు ఆవిష్కరిస్తూ శ్రీ నెహ్రూ "గాంధీజీ బోధనల్ని మీ హృదయాలలో ప్రకాశింప జేసుకొండి" అని కోరారు

అణు యుగంలో శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం పురోగమనం, పరిశ్రమలలో ప్రభుత్వ, ప్రయివేటు రంగాలు, నవభారతంలో కార్మికుల పాత్ర, జాతీయ శీలాన్ని పెంపొందించుకోవడం గురించి కూడ ఆయన ప్రస్తావించారు.

అణుయుద్ధమంటే ఐరోపాదేశాలు అమెరికా భయపడుతున్నవి. కాని మనం ఎవరికీ భయపడం. రష్యా, చైనా తరితరులతో మనం మంచి సంబంధాల్ని కలిగిఉన్నాము. పాకిస్థాన్‌తో మన సంబంధాలు బాగా ఉండకపోవచ్చు. పొరుగువారితో మన సంబంధాలు బాగుపడగలవని ఆశిస్తున్నానని ఆయనన్నారు.

పంచవర్ష ప్రణాళికలకు సోషలిస్టు వ్యవస్థ సమాజ స్థాపనకు ప్రయివేటు, పరిశ్రమలకు ప్రచారం చేసేవారు అడ్డంకులు వేస్తున్నారని ఆయనన్నారు. "మన ఆశయం సోషలిస్టు సమాజ స్థాపన. మార్గంలో అడ్డంకులున్నా వాటినిఅధిగమించగలం" అనినెహ్రూ ఉద్ఘాటించారు.

దేశానికి వోని కలగనంతవరకూ విమర్శను, వ్యక్తి చేతకతను అహ్వానిస్తామన్నారు. అభివృద్ధిపనుల్ని ప్రారంభించేముందు, అది ఎంత సమంజసమైనదైనా ప్రజలు జాగ్రత్త వహించాలన్నారు. జగదీశ్ చంద్రబోస్ శతతమ జయంతి ఉత్సవం

ప్రధాని నెహ్రూ నేడిక్కడ ఆచార్య జగదీశ్ చంద్రబోస్ శతతమ జయంతి ఉత్సవంలో ప్రసంగిస్తూ అంతర్జాతీయ చిక్కుల్ని తొలగించడానికి శాస్త్రీయ విజ్ఞానం, ఆధ్యాత్మిక స్వభావానికి మధ్య వివాహం జరగాలని సూచించారు. భారత దేశంలో బోస్ గొప్ప శాస్త్రవేత్త అనీ, ఆయన కృషి యితరులకు మార్గదర్శకం అవుతుందనీ నెహ్రూ ఆశించారు.

వివిధ దేశాలు, ప్రముఖ శాస్త్రీయ సంస్థలనుండి యీ సందర్భంలో సందేశాలు వచ్చినవి

ప్రభుత్వ సహాయంలో మానవత్వ లోపం

శ్రీ నెహ్రూ పశ్చిమ బెంగాల్ సంఘ సంక్షేమ సంస్థవారి ఎక్సరే క్లినిక్‌కు ప్రారంభోత్సవం చేస్తూ ప్రభుత్వ సహాయంలో ఎంత డబ్బు ఉన్నా, బాధిత మానవునికి ఉపశమనాన్ని కల్గించడానికి అవసరమయ్యే మానవత్వ దృక్పథం అందులో పిస్తుందన్నారు. ఈ సంఘానికి కేంద్ర న్యాయ మంత్రి శ్రీ ఎ. కె. సేన్ అధ్యక్షుడు.

రాష్ట్రపతి బోహార్లు

న్యూఢిల్లీ, నవం 30. రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ స్వర్గీయ జగదీశ్ చంద్రబోస్ 100వ జన్మదినోత్సవ సందర్భంగా యిక్కడ ఏర్పాటు చేయబడిన సమావేశములో ప్రసంగిస్తూ తనకు కలకత్తా విశ్వవిద్యాలయంలో బోస్ ఫిజిక్స్‌బోధించే రోజులు యింకా స్మృతి పథంలో ఉన్నవన్నారు. ఆయన శాస్త్రీయ పరిజ్ఞానానికి జోహార్లు అర్పించారు.

వ్యాయమూర్తి శ్రీ ఎస్. కె. దాస్, మేయర్ శ్రీమతి అరుణ అసఫలీ, ప్రముఖ శాస్త్రవేత్త డా॥ కె. ఎస్. కృష్ణన్ డా॥ వి. కె. ఆర్. వి. రావు కూడ ప్రసంగించారు.

పంజాబ్ ఆరోగ్యమంత్రి రాజీనామా

చండీఘర్, నవం 30

రాష్ట్ర శాసన సభకు తన ఎన్నిక చెల్లదని ఎన్నికల ట్రిబ్యునల్ తీర్పు యివ్వడంతోనే పంజాబ్ ఆరోగ్య మంత్రి మాస్టర్ గుర్‌బంత్‌సింగ్ మంత్రి పదవికి రాజీనామాయిచ్చారు.

అవినీతిని నిర్మూలించి నిజాయితీతో పనిచేయాలి

అప్పుడు మన దేశం స్వర్గంగా మారుతుందని ఉపరాష్ట్రపతి

కలకత్తా, నవం 30

ప్రధాని నెహ్రూతోబాటు ఢిల్లీనుండి నేడిక్కడికి వచ్చిన ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ జగదీశ్ బోస్ శతాబ్ది ఉత్సవంలోప్రసంగిస్తూ శాస్త్రానికీ, మతానికీ వ్యతిరేకత ఏమీలేదన్నారు. ఇంకా శాస్త్రానికీ, మూఢ విశ్వాసాలకూ వ్యతిరేకత ఉండవచ్చునన్నారు.

విశ్వమానవ కల్యాణానికి శాస్త్ర పరిశోధనాఫలితాలను వినియోగించాలని బోస్ కృషి చేశారన్నారు.

జాతీయ హైస్కూల్ భవనానికి శంకుస్థాపనంగావిస్తూ కేవలం సమాచారాన్ని, నేర్పునూ పొందటంలో మానవునికి సంతృప్తి కలగదనీ, ఆత్మ పరిపక్వాన్ని పొందాలనీ డా॥ రాధాకృష్ణన్ అన్నారు.

దేశంలోని పరిస్థితిని ప్రస్తావించి "మన దేశంలో అభివృద్ధిని నిరోధిస్తున్న దేమిటి?" అని ప్రశ్నించారు. అనేక యితర దేశాలకంటె మనదేశం ఎక్కువగా పురోగమించినదన్నారు. మనలో నిజాయితీ లోపించింది. అవినీతి పెరుగుతున్నది. తీవ్రంగా పోతున్నాము. వీటిని తొలగించుకోవడం అవసరం. మనకున్న అపారమైన సహజ సంపదలు, మానవశక్తిని సమన్వయ పర్చుకుని పనిచేయాలి. అప్పుడే దేశం స్వర్గతుల్యమౌతుందని ఆయనన్నారు. దేశ ఐక్యతకొరకు రాష్ట్రీయతత్వాన్ని వర్జించాలన్నారు

.....

సూడాన్‌చే ప్రజాచైనా గుర్తింపు

కైరో, నవం 30

సూడాన్ నూతన ప్రభుత్వపు విదేశాంగ మంత్రి నిన్న మొట్టమొదటి పాలసీ ప్రకటనలోనిస్తూ తమ ప్రభుత్వం ప్రజాచైనాను గుర్తించినట్లు తెలిపాడు. ప్రపంచ కూటములలో తమకు సంబంధం ఉండదనీ సైప్రస్, అల్జీరియా, కామెరూన్ల విముక్తి తమ అభిప్రాయమనీ ఆతడన్నాడు.

బోటుమునిగి 16 గురి మృతి

బారాబంకి, నవం 30

మొన్న హైదర్‌గఢ్ తహసీల్‌లోని సుజేహావద్ద గోమతీనదిలో ఒక బోటు మునిగి పోయినందున 16 గురు చనిపోయి ఉంటారని అనుమానిస్తున్నారు. బోటులో మొత్తం 20 మంది ఉన్నారు.

ఎన్. సి. సి. గ్లయిడింగ్ శిక్షణ ప్రారంభోత్సవం

హైదరాబాద్, నవం 30

ఇంట వగరాల ఎన్. సి. సి. రజతవార్షికోత్సవ సందర్భంగా యీరోజే రేగంపేట విమానాశ్రయములో ఎన్. సి. సి. పెరేడును తిలకించి గౌరవ వందనం స్వీకరించిన రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేనసచార్ ఎన్. సి. సి. సీనియర్ గ్లయిడర్ శిక్షణను ప్రారంభోత్సవం గూడా కావించారు. గ్లయిడర్ శిక్షణకు నేడు జరిగిన ప్రారంభోత్సవంలో ఎన్. సి. సి. సైనిక వైమానిక విభాగాలు మాత్రమే కాక సైమానిక విభాగంకూడా పాల్గొన్నది.

ప్రధాని నెహ్రూ ముఖ్యగ్రహణ ఖులముండి సందేశాలు పంపారు.

పెరేడులో [illegible] 250 మంది [illegible] కాలికలు పాల్గొన్నారు.

భవిష్యత్ సైనికులుగా [illegible] స్వాతంత్ర్యాన్ని [illegible] ప్రధాన కార్యదర్శి [illegible] కలదని గవర్నర్ సచార్ [illegible] దించారు. ఈ కార్యక్రమానికి [illegible] గాను త్యాగ, సమైక్యతా, [illegible] అతనరమని అయన [illegible] తెంగళ్ళ [illegible] ట్లుగా తయారు కావడానికి [illegible] యీఅవకాశాన్ని పూర్తిగా [illegible] గిరుచుకోవలసిందిగా ఆయన [illegible] కోరారు.

గవర్నర్‌కు స్వాగతమిస్తూ [illegible] కమాండర్ పి. కె. మాస్కోవ్ తమ [illegible] ములో ఎక్కువ కాలికల విభాగాలు గలిగిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రెండోదని 11 వందల మంది కాలికలు 3,500 మంది కాలికలు ఎన్. సి. సి. సీనియర్ జూనియర్ డివిజన్‌లలో ఉన్నారని తెలిపారు.

గత సంవత్సరము మార్చి 15 న ఏర్పాటుచేయబడిన 15 వ ఏర్ స్క్వాడ్రన్ నేటినుండి వ్యవహరిస్తున్నట్లు తెల్పి అన్నమాట

రాష్ట్రంలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన

తన ప్రభుత్వం సంకల్పించినదని ముఖ్యమంత్రి వెల్లడి

గుంటూరు, నవం 30

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ వాణిజ్య మండలి సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పాలని తన ప్రభుత్వం సంకల్పిస్తున్నదన్నారు. ఆ ఫ్యాక్టరీ 8నెలల్లోనే మంచి ఫలితాలనిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం కొంత పెట్టుబడిపెట్టి మిగిలిన మేర్లకు గ్యారంటీ యిస్తుంది.

పెద్ద పరిశ్రమల్ని నెలకొల్పడంలో పెట్టుబడిపెట్టాలని శ్రీ రెడ్డి రాష్ట్రంలోని పెద్ద వ్యాపారుల్ని కోరారు ఆంధ్ర వ్యాపారులు యింతవరకూ యీ పెద్ద రాష్ట్రంలో సహజ సంపదల్ని దోచ్యాపు చేయలేకపోవడం విచారకరమన్నారు

భారత వాణిజ్యమండలి ప్రధాన కార్యదర్శి శ్రీ భాసాల్, ఎ. పి. మాట్లాడుతూ కొద్దిపాటి పెద్ద పరిశ్రమలకంటె చాల చిన్న పరిశ్రమల్ని నెలకొల్పడం మంచిదన్నారు. లఘు పరిశ్రమల అభివృద్ధికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 600 బ్రాంచీలు వచ్చే కొద్ది సంవత్సరాలలో తగు సహాయాన్ని చేయాలని ఆదేశించబడినవని ఆయన వెల్లడి చేశారు. (పి టి.ఐ)

ఒక్క కాలేజికి ఒకే విద్యార్థి సంస్థ

విద్యేతరాంశాలపట్ల శ్రద్ధ ఎక్కువై విద్యాస్థాయిని దిగజార్చరాదని డా॥ డి. ఎస్. రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాదు, నవం 30

విద్యేతరాంశాల పట్ల విద్యార్థులు ఎక్కువ శ్రద్ధ చూపడం తగదని నిన్న ఉస్మానియా విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు డా॥ డి. ఎస్. రెడ్డి మందలించారు.

నిన్న ఉస్మానియా విశ్వ విద్యాలయపు జాతీయ విద్యార్థి యూనియన్ ప్రథమ మహాసభను ప్రారంభిస్తూ డా॥ డి. ఎస్. రెడ్డి కాలేజీల్లో అసంఖ్యాకంగా యూనియన్లు ఆసోసియేషన్లు ఏర్పాటు కావడంవల్ల వాటి ప్రయోజనమే భంగపడి శృంఖలమ మిగులుతుందన్నారు.

ప్రతి కళాశాలకు ఒక్క అసోసియేషన్ ఉంటే చాలునని శ్రీ డి. ఎస్. రెడ్డి సూచించారు.

విద్యార్థుల ప్రథమ కర్తవ్యం చదువుకోడం, విద్యను గ్రహించుకోడం. ఆ కృషిపైనే విద్యార్థులు తమ దృష్టి కేంద్రీకరించాలి. యూనివర్సిటీ విద్యాస్థాయి పడిపోతున్నదని ప్రతివారూ అంటున్నారు. ఇందుకనేక కారణాలుండవచ్చు. కాని విద్యేతర విషయాలపట్ల విద్యార్థులు తెక్కువ శ్రద్ధ చూపడంకూడా విద్యాస్థాయిదిగజారడానికి తోడ్పడుతున్నదని భావిస్తున్నానని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ డి. ఎస్. రెడ్డి పేర్కొన్నారు.

యూనివర్సిటీ స్టేషన్ వద్ద స్థానిక రైళ్ళమీద జరిగిన అల్లర్లు అధికారులకు చాల ఆందోళన కలిగిస్తున్నాయంటూ శ్రీ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులకు చెడుపేరు తెచ్చే పనుల పనుల వద్దని విజ్ఞప్తి చేశారు.

ఖుహాసభ అధ్యక్షురాలు కుమారి కళాశాల ప్రిన్సిపాలువగు శ్రీమతి కంభి డా॥ రెడ్డిని ఆహ్వానించారు. (పి-టి-ఐ-)

.....

బిహార్ విశ్వవిద్యాలయంలో హిందీ

మరో రెండేళ్లు వాయిదా

పాట్నా, నవం 30

విశ్వవిద్యాలయ బోధనా భాషగా హిందీని ప్రవేశపెట్టడం మరో రెండేళ్ళు వాయిదా వేస్తూ బిహార్ విశ్వవిద్యాలయం సెనేటు గత రాత్రి తీర్మానించింది. 1959 నుండి పరీక్షల్లో జవాబు పత్రాలు విద్యార్థులు హిందీలోనే వ్రాయాల్సి ఉంటుందని ఎనిమిదేళ్ళక్రితం బిహార్ యూనివర్సిటీ తీర్మానించింది.

గత రాత్రి సెనేటు సమావేశంలో ఆ తీర్మానంకూడా ప్రవరింపబడి బెంగాలీ, ఉర్దూ, ఇంగ్లీషు, ఒరియాల్లో కూడా సమాధాన పత్రాలు వ్రాయవచ్చునని పేర్కొనబడింది.

రాష్ట్రపతి పక్షాన శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఓటు

హైదరాబాద్, నవం 30

నిన్న రాష్ట్ర శాసనసభలో ఉస్మానియా యూనివర్సిటీ బిల్లుకు చెందిన ప్రతిపక్ష సవరణకు అనుకూలంగా ప్రముఖ కాంగ్రెసు వాయకుడు శ్రీ ఎ-సి- సుబ్బారెడ్డి ఓటుచేయడం ఎల్లరకూ ఆశ్చర్యం కలిగించింది-

శ్రీ బి- శ్రీ రామ్మూర్తి (సో) ప్రొఫెసర్లుగాని శాఖాధిపతులను సెనేటులో ఎక్స్ అఫిషియో సభ్యులుగా చేర్చడానికి అవకాశం కల్పించాలని బిల్లుకు సవరణ తెచ్చినప్పుడు ఓట్ల లెక్కింపు సమయంలో సుబ్బారెడ్డి ప్రతిపక్ష సభ్యులతోపాటు వేచి నిలుచున్నారు. చివరకా సవరణ 70 ఓట్లు ప్రతికూలంగా 40 ఓట్లు అనుకూలంగా వచ్చి వీగిపోయింది.

గ్రామాలను విభజిస్తున్న పంచాయత్ కమిటీల రాజకీయాలు-విద్వేషాలు

---పలుతావులనుండి వార్తలు

[మా-వి]

నల్గొండ, నవం 30

ప్రభుత్వం పంచాయతీ కమిటీలను ప్రోత్సహించి ప్రతి గ్రామంలోకూడా పంచ్ కమిటీలను స్థాపించాలనే ఉద్దేశంతో ఉంది. ప్రస్తుతం స్థాపింపబడిన పంచ్ కమిటీలు క్రమపద్ధతిలో నడచుచున్నవా లేవా అని చూచే అధికారులు లేనట్లు తెలుస్తున్నది. ప్రభుత్వ ఉన్నతాధికారుల పరిశీలన లేకారణంగా కొన్ని గ్రామాల పంచాయతి కమిటీలలో అధికార దుర్వినియోగములు చట్టధిక్కరణలు సంభవిస్తున్నవి.

ఈదులూరులో

నల్లగొండ తాలూకా ఈదులూరు గ్రామంలో గ్రామస్తులకు పంచాయతి కమిటీ వారికి ఏ కారణాలవల్లనో మనస్పర్థలు ఏర్పడి రెండు పక్షములుగా మారి ఒకరిపై నొకరు కరపత్రాలను ప్రచురింప చేసుకోవటం వార్తాపత్రికలలో ప్రకటనలు చేయటం జరిగినవి ఈమనస్పర్థలుక్రమంగా వృద్ధి చెందుచు దౌర్జన్య పద్ధతులు కూడా అవలంబించుట తటస్థించినందున ఇందులో ఒక పక్షంవారు పోలీస్ వారి సహాయాన్ని కోరినట్లు తెలుస్తున్నది.

(4 వ పేజీ చూడుడు)

ముంద్రాకు బెయిలు మంజూరీ

కాని కలకత్తాకోర్టు వారంటుపై తిరిగి అరెస్టు

లఖ్నో, నవం 30

అలహాబాద్ హైకోర్టు లఖ్నో బెంచి సీనియర్ జడ్జి శ్రీ వి. డి. భార్గవా కలకత్తా పారిశ్రామికుడు శ్రీ హరిదాస్ ముంద్రా బెయిలు దరఖాస్తును మంజూరు చేశారు. ఈ ఉత్తర్వు ప్రకారం అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ముంద్రాను విడుదలచేసి తిరిగివెంటనే జైలు కస్టడీలో ఉంచారు. డిసెంబరు 1వ శ్రీ ముంద్రా కలకత్తా హైకోర్టులో హాజరు కావాల్సి ఉన్నందున అందుకు చెందిన వారంటు ప్రకారం యీ అరెస్టు జరిగింది. మరో కేసు విషయంలో శ్రీ ముంద్రా న్యూఢిల్లీ స్పెషల్ పోలీసు సూపరింటెండెంటుకు కూడా కావలసి ఉన్నారు.

జర్మనీపై చర్చలకు ఆరునెలల గడువు

రష్యాప్రధాని కృశ్చేవ్ ప్రకటన

మాస్కో, నవం 30

రష్యా ప్రధాని నికిటా కృశ్చేవ్ నిన్న అల్బేరియా రాయబార కార్యాలయంలో ఒక స్వాగతంలో పాల్గొంటూ బెర్లిన్ భవిష్యత్తును గురించి ఆరునెలల్లో సమాలోచనలు ప్రారంభం కాకుంటే రష్యా తన నిర్ణయాలను తాను సొంతంగా అమలు జరుపుతుందన్నాడు- యుద్ధకాలంలో మిత్రరాజ్యాలైన దేశాలతో కలసి స్నేహభావంతో రౌండ్ టేబుల్ సమావేశాలను జరుపాలని రష్యా వాంఛిస్తున్నట్లాయన పేర్కొన్నాడు.

తూర్పు జర్మనీలోని డెమోక్రాటిక్ రిపబ్లిక్ ప్రాతిపదికమీద జర్మనీ ఏకీకరణకు బాన్‌లోని ప్రభుత్వం అంగీకరించారు- పశ్చిమ జర్మనీ ప్రాతిపదిపై ఏకీకరణకు తూర్పు జర్మనీ ఒప్పుకోదు అని రష్యా ప్రధాని కృశ్చేవ్ ప్రస్తావించి ఫ్రెంచి రాయబారి వంక తిరిగి మీ దేశంవలె మాదేశంకూడా జర్మనీ దురాక్రమణక్రింద నలిగిపోయినదే కాబట్టి పరిష్కారానికి మా సూచనను మీరెందుకు ఒప్పుకోరు అని ప్రశ్నించాడు

వసంత కుసుమాకరమాత్రలు

వీనియందు మంచి ముత్యముల భస్మము, బంగారు భస్మము మొదలగు విలువగలభస్మములు చేరియున్నవి. మరియు అత్యద్భుతములగు అనుపానములు కూడ నేరియున్నవి. కావున ఇవి తెల్ల కుసుమ, ఎఱ్ఱ కుసుమ ప్రగాఢవ్యాధులుక్ల రక్తవిరేచనములు, మధుమేహము, అతిమూత్రము శీఘ్రస్ఖలనము శుక్లనష్టము, వీర్యము పలచగ నుండుట కాళ్ళు లాగుట నడుమునొప్పులు, సమస్తమగు మేహవ్యాధులు, సెగ, నోటిపూత రక్తపిత్తము, నేత్రవ్యాధులు, కాళ్ళు చేతులు మంటలు, రక్తదోషములు, చర్మవ్యాధులు, సవాయి వ్యాధులుగాని సెగ వ్యాధులుగాని జీర్ణించుటచేగలిగిన వ్యాధులుగాని క్షయ, శరీరము శుష్కించుట, పాండువు, కామెర్లు బలహీనత గుండెదడ, ఉరఃక్షతము, తిమ్మెర్లు, ఉన్మాదము, అపస్మారము మూర్ఛ, జ్ఞాపకశక్తి సరిగ లేకపోవుట, నిద్ర సరిగపట్టకపోవు, శిరస్సు పోటు, పార్శ్వపు కొప్పి మొదలగువ్యాధులు అత్యద్భుతముగా నశింపచేయును. అధికమగు బలమును కలిగించును. శుక్ల దోషములను, గర్భాశయ దోషములను పోగొట్టును. సత్సంతానమును కలిగించును.

60 మాత్రలు రు. 15-0-0 లు

శ్రీ పాదకృష్ణమూర్తిశాస్త్రి & సన్సు
రాజమండ్రి.

భిన్నవాదులలో భిన్నాభిప్రాయాలు!

కాంగ్రెస్‌నుండి వెంటనే వైదొలగాలని శ్రీలచ్చన్న, తొందర పాటు కూడదని డా॥ చెన్నారెడ్డి

హైదరాబాద్, నవం 30

కాంగ్రెసులోని భిన్నవాదులు నేడిక్కడసమావేశమై కాంగ్రెసునుండి వైదొలగడం, కాంగ్రెసుకు పోటీగా కాంగ్రెసు పరిషత్ లేక కాంగ్రెసు సంస్కరణల కమిటీని నెలకొల్పడం అనే రెండు ప్రతిపాదనల్ని పరిశీలించారు. కాని ఒక నిర్ణయానికి రావడంలో ఏకీభావం కుదరలేదు పాలకవర్గ చర్యల్ని విమర్శిస్తూ ఒక తీర్మానం ఆమోదించ బడింది. ఈ విషయంలోనే ఏకీభావం ఉన్నది.

డా॥ చెన్నారెడ్డి ప్రసంగిస్తూ ప్రస్తుతం కాంగ్రెసు, ప్రభుత్వం పనిచేస్తున్న తీరులో సరియైన కాంగ్రెసువాది ఎవరూ తన ధర్మాన్ని నిర్వహించలేక పోతున్నారని పేర్కొన్నారు గ్రూపు రాజకీయాల ప్రాతిపదికపై పరిపాలన కొనసాగుతున్నదన్నారు. తమ ప్రయత్నాలు మంత్రి వర్గంలో ప్రవేశించాలనే ఉద్దేశంతోగాక కాంగ్రెసు నుబలపర్చడానికేజరుగుతున్నవన్నారు

అధికారవర్గం వైఖరి కారణంగా కాంగ్రెసు స్థాయి తగ్గిన సంగతిని ఎవరూ కాదనలేరని శ్రీ కల్లూరి చంద్రమౌళి అన్నారు కాంగ్రెసుకు పోటీ సంస్థను నెలకొల్పాలని శ్రీ శీర్ల బ్రహ్మయ్య అన్నారు. కాంగ్రెసు అధిష్ఠానవర్గం భిన్నవాదులకు న్యాయాన్ని చేకూర్చదని శ్రీ వి. వి. రమణ, (ఎం పి) అన్నారు. ప్రజలలో అధికారవర్గము పట్ల అసంతృప్తి పెరిగిందని శ్రీ ఓబుల రెడ్డి అన్నారు.

ప్రకాశగిడ్డి కోటిలో జరిగిన సాయింత్రం సమావేశంలో శ్రీ గౌతు లచ్చన్న కాంగ్రెసునుండి వెంటనే వైదొలగాలన్నారు. కాని తొందరపడి ఎట్టి చర్యనూ గైకొనరాదనీ, కాంగ్రెసులోఉంటూ కేలలాన్నిసంపాదించాలనీ డా॥ చెన్నా రెడ్డి అన్నారు.

సంజీవరెడ్డి మంత్రివర్గానికి వ్యతిరేకంగా అలూకా స్థాయిలో ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి కార్యకర్తలు సమావేశాలు జరపాలని సూచిస్తూ తీర్మానంచేశారు.

డా॥ చెన్నా రెడ్డి ఏర్పాటు చేసిన యీ సమావేశంలో డా॥ ఎ. బి. నాగేశ్వరరావు, గోపాలరావు ఎక్బోటే, బొమ్మకంటి సత్యనారాయణ రావు, మల్లిఖార్జున రాజేశ్వర రావు, దివి కొండయ్య, పున్నయ్య, రాములు, చెన్నయ్య, గోకా రామలింగం, జి యార్ దాస్, బి. వి. శివయ్య, బీశెట్టి అప్పారావు సి వెంక్, సత్యనారాయణ, పి. రాజగోపాలనాయుడు చల్లా సుబ్బారాయుడు, ఆర్, జగన్నాథం ప్రభృతులు పాల్గొన్నారు.

"ములుగు" లో వెలుగు

శ్రీ యం. యల్. నరసింహారావు

[భారత దేశంలో ఒక యుగం అంతం కావచ్చింది. నూతన శకంలో అడుగుపెట్టుతున్న మహత్తర సమయమిది. ప్రణాళికలు రచించుకోవడం ద్వారా సోషలిజం ఊతచేసుకొని శాస్త్రీయమైన విధంగా ఆర్థిక సమస్యలు పరిష్కరించుకొనే శకం ఇది. -: ప్రధాని శ్రీనెహ్రూ.]

వరంగల్లు జిల్లాలో వరంగల్లు పట్టణానికి సుమారు 30 మైళ్ళ దూరంలో ఉన్నది ములుగు. తెలంగాణాలో కల్లా ములుగు తాలూకా వెనుకబడిన ప్రాంతం. దట్టమైన అడవులతో, జనాభాలో అధిక భాగం ఆదిమ వాసులగు కోయలతో, వెనుకబడిన తరగతుల వారితో నిండి ఉంటుంది. నిరంకుశ పరిపాలకుల కాలంలో ఈ ప్రాంతం అభివృద్ధికి బొత్తిగా శ్రద్ధ చూపబడలేదు. పోలీసు దర్యాప్తు ముందు ఆ తరువాత కొంత కాలం ఈ ప్రాంతం అసాంఘిక శక్తులకు ఆటస్థలాలయి అనేక విధాల అనేక బాధలకు గురికావలసి వచ్చింది.

హైదరాబాదు రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ ప్రాంతం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నది. ప్రథమ పంచవర్ష ప్రణాళికలో కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమం క్రింద ములుగు తాలూకాలో అరవై వేల జనాభా గల మూడు వందల పది చేను చ. మైల్. విస్తీర్ణంగల, 57 గ్రామాలు ఒక బ్లాకుచేసి ప్రజాభ్యుదయ కార్యక్రమాలు అమలు జరపటానికి పథకం తయారు చేయటం జరిగింది. ఈ ప్రాంతం ప్రజలలో అధిక సంఖ్యాకులు అడవులలో అక్కడక్కడా నివసిస్తూ తమ కొక్కల మీదనే జీవించేవారు ఉన్నారు. ఇది అంతా మలేరియా ప్రాంతం. ఈ పరిస్థితులన్నీ అజ్ఞానం పేదరికం అనే అంధకారంలో వివిధ ప్రదేశాలలో భిన్నాభిన్నంగా నివాసాలు ఏర్పరచుకొని కాలక్షేపం చేసే వారిని ఒక చోటికి సమీకరింపచేయటం, వారికి గృహ వసతి ఏర్పరచి, కొత్త కాలనీలు కట్టటం, మలేరియాను రూపుమాపటం, రాళ్ళ పోకల సౌకర్యాలు అభివృద్ధి చేయటం వంటి తక్షణ సమస్యలకు ఈ స్కీములో ప్రాధాన్యం ఇవ్వటం జరిగింది. సవంబరు 2, 1952 తేదీనాడు ములుగు కమ్యూనిటీ అభివృద్ధి బ్లాకు ప్రారంభోత్సవంతో యీప్రాంతపు, ప్రజాజీవితంలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైంది. ఆ తరువాత ఈ ఆరు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం అనేక ప్రజాభ్యుదయ కార్యక్రమాలను యీ బ్లాకులో అమలు జరిపింది. నేటికీ అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నవి. నేడు యీ ప్రాంతపు ప్రజలలో చైతన్యం కనిపిస్తుంది. ప్రభుత్వ ప్రణాళికను విజయవంతం చేయటంలో ప్రభుత్వ సిబ్బందితో పూర్తిగా సహకరిస్తూ ముందడుగు వేస్తున్నారు. ఇప్పటికీ ఈ బ్లాకులో వివిధ రంగాలలో అనేక విజయాలు సాధించటం జరిగింది. విజయపథంతో ప్రజలు ముందుకు సాగిపోతున్నారు.

మన దేశంలో పల్లె ప్రజల జీవనాధారం వ్యవసాయం మీదనే. అందుకే ఈ ప్రాంతంలోని గ్రామాలలో ముఖ్యంగా వ్యవసాయాభివృద్ధికి, వ్యవసాయ దారుల అభివృద్ధికి దోహదంచేకూర్చే కార్యక్రమాలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వటం జరిగింది.

వ్యవసాయ రంగంలోనే అభివృద్ధికి కాక, నీటి వసరులు, విద్య, ఆరోగ్యం, పశుపోషణ, రహదారులు, సహకార సంఘాలు నెలకొల్పటం, సాంఘిక సంక్షేమం, ఆదిమజాతుల సంక్షేమం వంటి అనేక రంగాలలో అభివృద్ధికి కూడా కృషిచేయటం జరిగింది. ఇంకా జరుగుతున్నది. ఈ ప్రాంతంలో ముఖ్యమైన పంటలు వరి, జొన్న, కొద్దిగా అపరాలు మాత్రమే పండుతవి. భూమి అంతగా సారవంతమైనది కాదు. ఇసుక నేల. వర్షపాతం 35 నుంచి 40 ఇంచుల వరకూ ఉంటుంది. పెద్దపెద్ద భూకమతాలు భూస్వాములయా జమాన్యంలో వుండి, వారు ఎక్కడో పట్టణాలలో వుండి, కౌలుకు ఇవ్వటం జరుగుతూ వుండేది. కౌలుదార్లు పాయకార్ల దగ్గర ఎప్పుడో వచ్చి కాస్త్రవసూలు చేసుకొని పోవటం జరుగుతుండేది. భూస్వాముల భాగం పోతే కౌలుదారుకు మిగిలేది బహుతక్కువ కావటంవల్ల, భూమిపై తనకు యాజమాన్యపు హక్కు లేకపోవటంవల్ల సేద్యం చేసే కౌలుదారు శ్రద్ధగా పనిచేసేవాడుకాదు. ప్రభుత్వం ఈ గైర్ హాజరీ భూస్వామ్య (ఆప్సెంటీల్యాండు లార్డు) విధానానికి స్వస్తి చెప్పించదలచి, కౌలుదారీ శాసనాన్ని ఈ ప్రాంతంలో అమలుపరిచింది. ఈ శాసనం రెండవదశలో అమల్లోపెట్టిన 38-ఇ సెక్షనుద్వారా అనేకమంది కౌలుదార్లకు వారు సేద్యంచేస్తున్న భూములపై యాజమాన్యం లభించింది. (ఈ చట్టము ములుగు తాలూకాలో, ఖమ్మమ్ జిల్లాలోనూ మాత్రమే అమలు జరిపారు) దానితో ప్రతి వ్యవసాయదారుడికి భూమిపై శ్రద్ధ కలిగింది. కష్టించి పనిచేయటం మొదలుపెట్టాడు. దీనికితోడు ఈ ప్రాంతపు సి. డి. బ్లాకు కార్యక్రమాల క్రింద వ్యవసాయదారులకనేక విధాల సహాయం లభించటం జరిగింది. సి. డి. కార్యక్రమంక్రింద ప్రభుత్వం వ్యవసాయదారులకు కుంటలు, గొట్టపు బావులు, కాల్వలు చెరువులవంటి నీరు పారుదల సౌకర్యాలు కలుగచేయటం జరిగింది. శ్రేష్ఠమైన విత్తనాలు సరఫరాచేయటం, రసాయకని ఎరువులు పంచటం, ఉత్తమ తరగతికి చెందిన ఆధునిక వ్యవసాయపు పనిముట్లు సమకూర్చి చేయటం, పశువ్యాధుల నివారణ, వెటర్నరీ, యితర మొక్కలకు సంభవించే రోగాల నివారణవంటి అనేక సౌకర్యాలు కలుగచేయటంకూడా జరిగింది. ఇవికాక కోళ్ళ పెంపకం, పండ్ల తోటల పెంపకం, చేపల పరిశ్రమవంటి కార్యక్రమాలుకూడా నిర్వహించటంలో ప్రజలకు ప్రోత్సాహం ఇవ్వటముకూడా జరిగింది. వ్యవసాయ రంగంలో అమలు జరిపిన పై అభివృద్ధి కార్యక్రమాల సత్ఫలితాలు ప్రజలు తెలుసుకున్నారు. ప్రభుత్వము తలపెట్టిన ప్రతి కార్యక్రమములో సహకరిస్తూ వచ్చారు. 1952 నుంచి యిప్పటి వరకు జరిగిన అభివృద్ధిని పరిశీలిస్తే అంతకుముందు రైతు తన భూమిలో ఒక్క పంట మాత్రమే పండిస్తే ఇప్పుడు అదే భూమిలో రెండు పంటలు పండిస్తున్నాడు. పూర్వం 7 వేల ఎకరాలు మాత్రమే యీ ప్రాంతంలో సేద్యం అయితే, యిప్పుడు 22 వేల ఎకరాలకుపైగా భూమి ఆరీ పంటల క్రింద పది వేల ఎకరాలు తారీ పంట క్రింద సేద్యం అవుతూన్నది. ఆ రోజుల్లో ఎకరానికి ఆరు మణుగుల ధాన్యాన్ని మాత్రమే పండించే రైతు ఇప్పుడు ఇరవైఅయిదు మణుగుల ధాన్యం పండిస్తున్నాడు.

బ్లాకు ప్రారంభోత్సవం తరువాత జపాను వరి సాగు పద్ధతి ప్రవేశపెట్టబడినది. ఈ నాడు దాదాపు 8 వేల ఎకరాలలో ఈ పద్ధతిలో నాటు వేయబడుతూంది. ఇంతేకాక, వ్యవసాయాభివృద్ధి విధానాన్ని సూచించే 13 మోడల్ ఫార్మ్లు (నమూనా క్షేత్రాలు) నాలుగు ఎకరాలకు ఒక ఖండం చొప్పున ఏర్పరచి, వీటిలో నవీన సాగు పద్ధతులను, విత్తనాలు నాటటం, ఆధునిక వ్యవసాయయంత్రాలు ఉపయోగించటం, ఎరువులు వేయటంవంటి నూతన పద్ధతులు బోధించటానికి ఉపయోగించటం జరుగుతూంది. ఇదిగాక, గోవిందరావు పేట అనే గ్రామంలో ఒక ప్రదర్శన క్షేత్రం, జరైన ఎకరాల భూఖండంలో జపాను సాగు పద్ధతిని ప్రదర్శించటానికి ఏర్పాటు చేయబడింది. పంటల పోటీల నిర్వహించి రైతులకు ప్రోత్సాహము కలుగచేయటం జరుగుతూంది. ఈతీరుగా మధ్య తరగతి, చిన్నచిన్న కర్షకులకు పై విధంగా ప్రోత్సాహము ఇవ్వటమేకాక, సహకార సంఘాలద్వారా సమష్టి వ్యవసాయ క్షేత్రంకూడా నెలకొల్పడం జరిగింది. ఈ పథకం క్రింద ములుగుకు 16 మైళ్ళదూరంలో 'చలవాయి'లో సహకార క్షేత్రానికి ప్రభుత్వము తరఫున రూ. 7500 లు సబ్సిడీ, 7500 వడ్డీలేకుండా అప్పు ఇదికాక పది వేల రూపాయల పేరు కాపిటలు క్రింద లభించింది. ఈ సొసైటీలో 25 కౌలుదారుల భాగస్వాములు 800 మంది పదివేల రూపాయలు చెల్లించిన ఇతర సభ్యులూ ఉన్నారు. ఈ ఫార్మ్ మేనేజింగు కమిటీ అధికార అనధికార సభ్యులలో ఎన్నికలద్వారా ఏర్పాటై పనిచేస్తున్నది.

ఇక మన గ్రామీణ వ్యవసాయానికి అత్యవసరమైన పశుగణ అభివృద్ధికై ఈ బ్లాకులో ప్రత్యేక శ్రద్ధ గైకొనబడింది. పశువులలో ప్రబలే అంటు వ్యాధుల నివారణ, ఆరోగ్యవంతమైన మేలురకం పశువులవృద్ధికై కృషి చేయటం వంటి చర్యలు తీసుకోవటంద్వారా పశువుల అభివృద్ధికి కృషి జరిగింది. ఒక పశు చికిత్సాశాలను ములుగులో నెలకొల్పబడింది. ఒక సంచార దళం ఆసుపత్రి, గ్రామ సేవకులకు తాత్కాలిక చికిత్సకై మందుల పెట్టెలు సరఫరా చేయటం వంటివి అమలు జరిగినవి. ఇక మేలు రకం పశు సంతానం అభివృద్ధికిగాను ఆరు మూల్యా బ్రీడింగ్ బుల్సు, ఒక బ్రీడింగ్ దున్న యీ బ్లాకులో ఉన్నవి. ఇవి కాక యాభై బ్రీడింగ్ కోళ్ళుకూడా తేబడినవి. కోళ్ళ పెంపకం, తత్సంబంధిత జరపటం, కోళ్ళలో ప్రబలే వ్యాధులను నిరోధించటానికి చర్యలు గైకొనబడినవి. ఈ బ్లాకులో రెండు నమూనా కోళ్ళ పెంపకం ఫారాలు ఒకటి జాకారం లోనూ, మరొకటి భూసాపూర్ లో ఆధునిక పద్ధతులలోనెలకొల్పబడినవి. ఈ ఫారాలలోని గ్రుడ్లు స్థానిక వ్యవసాయదారులకు పంచి, వాటినిపొదిగి వృద్ధిచేసుకోవటంలో సహాయపడి, ఈ పరిశ్రమ అభివృద్ధిలో వారికి సహాయపడటం జరుగుతున్నది.

1952 తరువాత ఈ బ్లాకులో సహకార ఉద్యమం బాగా వ్యాప్తి చెందింది. దాదాపు పది క్రెడిట్ సొసైటీలు, 32 గ్రైన్ బ్యాంకులు 4 యితర రకాల సంఘాలు ప్రస్తుతం పని చేస్తున్నవి. ఇవికాక కొన్ని ఇతర సహకార సంఘాలు చేనేత పారిశ్రామికులవి, భూమి తనఖా బ్యాంకులు, చిన్న చేతి పరిశ్రమల వారి సంఘాలవంటివికూడా కొన్ని పనిచేస్తున్నవి. ఈ బ్లాకులో టూకా వ్యవసాయదార్లకు అప్పులిచ్చేకార్యక్రమమేకాక, చెరువుల మరమ్మతులాంటి కంట్రాక్టు పనులు కూడా చేస్తుంది. ఈ బ్లాకులో చిన్న పరిశ్రమల అభివృద్ధికింద "పైలెట్ ప్రాజెక్టు" స్కీము అమల్లో పెట్టటం జరిగింది. ఈ స్కీము క్రింద 12 చేనేత చేతివృత్తుల పారిశ్రామిక సంఘాలు నెలకొల్పారు. వీటిలో చేనేత, చేతివృత్తులు, దంపుడు బియ్యము పరిశ్రమ, తోళ్ళ పరిశ్రమ, వడ్రంగం, తాటి బెల్లం పరిశ్రమ వంటి పారిశ్రామిక సంఘాలున్నవి. సహకార సంఘాలద్వారాకాక, గ్రామీణ చేతి పరిశ్రమలను అభివృద్ధి పరచటానికి గ్రామీణ చేతి వృత్తుల కళాకారులకు ప్రోత్సహించటానికి కృషి చేయటం జరిగింది. పై వృత్తులలో శిక్షణ యివ్వటానికి శిక్షణ కేంద్రాలు నెలకొల్పబడినవి. ఇలాంటి శిక్షణ కేంద్రాలలో ప్రథమ ప్రణాళికలో దాదాపు 160 మందికి పైగా శిక్షణ యివ్వటం జరిగింది. వీరికందరికీ వారి వారి వృత్తులలో నూతన పద్ధతులను, ఆధునిక పనిముట్లు ఉపయోగంవంటివి నేర్పి, ఆ వృత్తులలో వారు స్వతంత్ర జీవనము చేసుకోవటానికి అనువుగా వారికి ప్రభుత్వం అప్పులిచ్చి, వారు శిక్షణ పొందిన వృత్తిలో జీవనము చేసుకోవడానికి దోహదం కలుగచేయబడింది. ఈ గ్రామీణ పరిశ్రమ అభివృద్ధి స్కీములో ముఖ్యముగా చేనేత పట్టు పరిశ్రమ, తేనె పరిశ్రమ, తాళ్ళు పేనటం, కుట్టుపని, ఉన్ని, వడ్రంగం, నవారు, జంపఖానాలు, గొంగళ్ళు నేయటం, కంసాల పని, నకాషు పనివంటి పనులు చేసే పల్లె పారిశ్రామికులకు ప్రోత్సాహం కలుగచేయటమే యీ స్కీము ముఖ్యోద్దేశము. ఈ ప్రాంతంలో యీ పరిశ్రమల అభివృద్ధికి ఇంకా కృషి జరుగుతున్నది ఉన్నది.

సి. డి. బ్లాకు ప్రారంభమయిన తరువాత యీ బ్లాకులో పాఠశాలల సంఖ్య రెండింతలయింది. విద్యార్థుల సంఖ్య మూడింతలు అయింది. ఇప్పుడు యీ బ్లాకులో ఒక ఉన్నత పాఠశాల, దాదాపు 58 మాధ్యమిక, ప్రాథమిక పాఠశాలలున్నవి. 38 నిర్బంధ పాఠశాలలు పని చేస్తున్నవి. అనేక చోట్ల పాఠశాలలకు మంచి భవనాలు నిర్మించారు. కొన్నిచోట్ల యింకా నిర్మాణంలో ఉన్నవి.

ములుగు బ్లాకులో అత్యధిక సంఖ్యాకులు కోయ, లంబాడీ, కురవ మొదలైన వెనుకబడినజాతుల వారు నివసిస్తారు. అన్నివిధాల వెనుకబడినవారిలో సాంఘిక విద్యా ప్రచారం యెక్కువ చేయాలని విషయము గుర్తించబడింది. ప్రజలలో చైతన్యం కలిగించటానికి సాంఘిక సమానత్వం, ప్రణాళిక లక్ష్యంవంటి విషయాలలోనూ, ఇతర విజ్ఞానప్రదమైన విషయాల ప్రచారానికి కృషి చేయటం జరిగింది. మన రాజ్యాంగం, పౌరసత్వ హక్కులు, పరిజల బాధ్యతలు, ప్రజాస్వామ్యం దాని విలువ, వయోజన వోటింగు వంటి ముఖ్య విషయాలు బోధించటంలో గ్రామ సేవకులు, సాంఘిక విద్యా కార్యకర్తలు తీవ్ర కృషి చేశారు. అస్పృశ్యతా నివారణ, ఆదిమజాతి సంక్షేమం, వారి సాంస్కృతిక విషయాల సంరక్షణవంటి పనులు సాంఘిక సేవాసంస్థవారు కృషి చేశారు. నేటికీ చేస్తున్నారు. చిన్న దిన్న గ్రామాలు విస్తరచటము. దర్బారోత్సవాలు, నాటక ప్రదర్శనాలు, బుర్రకథలు, చలనచిత్రాలవంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటంద్వారా ప్రజలకు విజ్ఞానప్రదమైన విషయాలు బోధించటం జరిగింది. గ్రామ నాయకుల శిక్షణ శిబిరాలు ఏర్పాటుచేసినవారి ద్వారా ప్రతి గ్రామంలో చైతన్యం కలిగించటానికి కృషి జరిగింది. ప్రభుత్వం తరఫున డబ్బుఖర్చుచేసి పనులు చేయటమే కాక ప్రజలు కాయకష్టం చేసి తమ పనులు తాము చేసుకొనేట్టు చేయటానికి కృషి చేయటం జరిగింది. ప్రజలు యీ బ్లాకులో శ్రమదానం చేసి అనేక చిన్న చిన్న రోడ్లు, బావులు, చిన్న కాలువల వంటివి స్వయంగా నిర్మించుకున్న ఘట్టాలు అనేకం కానవస్తవి. అనేక గ్రామాలలో, మహిళాభ్యుదయం, బాల బాలికల అభివృద్ధి శిశు సంక్షేమం వంటివి గ్రామీణ సేవకురాండ్రు పనిచేశారు. గ్రామీణ మహిళలకు లకు ఆరోగ్య సూత్రాలు బోధించటం, గృహపారిశుద్ధ్యం, పొగలేని పొయ్యిలు వేయటం వంటివిచూపి వారు సుఖవంతము, ఆరోగ్యవంతమైన జీవితానికి అలవాటు పడేట్టు చేయటం జరిగింది. కొన్ని గ్రామాలలో మహిళాభ్యుదయానికి మహిళలకు కుట్టు పనులు నేర్పటం, గృహ పరిశ్రమలలో శిక్షణ ఇవ్వటంవంటి కేంద్రాలు నెలకొల్పబడినవి. ఇవికాక, వయోజన విద్యాకేంద్రాలు, యువజన క్లబ్బులు, సాంస్కృతిక కార్యక్రమాలు, కమ్యూనిటీ రేడియో సెట్లు నెలకొల్పటం వంటివికాక మేలాలు జాతరలు వంటివి కూడా అనేకం ఏర్పాటు చేయబడినవి.

ఈ ప్రాంతంలో ప్రజలకు వైద్య సౌకర్యాలు కలిగించటానికి కూడా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేబూనింది. ప్రథమం యీప్రాంతంలో విరివిగాఉన్న మలేరియా వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవటం జరిగింది. మలేరియా బాగా వ్యాపించే చోట్ల వైద్య బృందం డి. డి. టి. లాంటి ఔషధాలద్వారా దోమలను హతమార్చి యీ వ్యాధిని నిరోధించటం, వ్యాధి చే బాధపడుతున్న రోగులకు మందులు పంపిపెట్టటంవంటి కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది. ఒక వైద్యశాఖాధికారి, ఒక ఆరోగ్య అధికారి, ఇద్దరు కాంపౌడర్లు, ఇద్దరు మంత్రసానులు, ఇద్దరు ఆయాలు ఈ బ్లాకులో పనిచేస్తున్నారు. యీ అధికార్లు అవసరమైనప్పుడు గ్రామాలలో పర్యటించి రోగులకు చికిత్స చేయటంకూడా జరుగుతూంది. ఇంతే కాక గ్రామ సేవకులకందరికీ ఫస్టు ఎయిడ్ బాక్సులు సప్లయి చేయటం కూడా జరిగింది. ఇలాంటి చర్యలు తీసుకోవటంవల్ల గత 6 సంవత్సరాలలో యీ ప్రాంతంలో మలేరియా వ్యాధిని చాలవరకు అరికట్టటం జరిగింది. ఇది మలేరియా ప్రాంతం అనే పేరు కూడా రోజురోజుకూ మాసిపోతున్నది.

ములుగు బ్లాకు ప్రాంతంలో చెదురు చెదురుగా నివసించే ప్రజలను ఒకచోటికి చేర్చి, వారికి గృహ వసతి కల్పించటానికి ఒక పథకము తయారు చేయబడింది. ఈ పథకము క్రింద అనేక కాలనీలు నెలకొల్పి గ్రామీణ గృహాలు నిర్మించటం జరిగింది. ఇలాంటివి 14 ప్రదేశాలలో దాదాపు 800కు పైగా ఇండ్లు కట్టించబడినవి. వీటిలో కొన్ని కొత్తగా నిర్మింపబడినవి. మరికొన్ని పునర్నిర్మాణం చేయబడినవి. ఈ పునరావాస కార్యక్రమంలో కట్టించిన ఇండ్లు ఆరోగ్యకరప్రదముగా మంచి గాలి, వెలుతురు వచ్చేటట్టు నవీన పద్ధతులలో నిర్మించటం జరిగింది. ఇదికాక కొన్ని ప్రదేశాలలో ప్రజలకు కలప, ఇతర గృహ సామగ్రి ఉచితంగా యిప్పించటము జరిగింది. "జవాహర్ నగర్" "జాకారం" లాంటి కాలనీలపై పునరావాస పద్ధతి క్రింద నిర్మించబడినవి. భూసాపూర్ లో కొత్త ధరలో గృహ నిర్మాణాలు చేయబడినవి. ఈ ప్రాంతంలో రాళ్ళ పోకల సౌకర్యాలు చాలా తక్కువ. గ్రామీణులకు మార్కెటింగ్ వసతులు కల్పించటానికి ఎప్రోచ్ రోడ్లు చేయబడినవి. కొన్ని చోట్ల వర్కాట్ రోడ్లుకూడా నిర్మించటం జరిగింది సిబ్బందికై క్వార్టర్ల నిర్మాణం జరిగింది. ఇదికాక, మంచి నీటి బావులు, కమ్యూనిటీహాల్సు హరిజనవాడలఅభివృద్ధివంటిఅనేక చిన్నచిన్న కార్యక్రమాలుఅనేకం నిర్వహించబడినవి.

ములుగు తాలూకాకు చరిత్రాత్మకమైన ప్రాముఖ్యంఉంది. ఇప్పటికి 700 సంవత్సరాలకు పూర్వము అనుకుంటే నేటి హన్మకొండరాజధానిగా ఆంధ్రదేశమున పరిపాలన చేసిన కాకతీయ చక్రవర్తుల కాలములో నిర్మించబడిన అనేక దేవాలయాలు, శాసనాలు యీ ప్రాంతములో విరివిగా కనిపిస్తవి. ప్రసిద్ధ రామప్ప దేవాలయం యీ ప్రాంతంలోనిదే. ములుగు బ్లాకులో రెండు చెర్వులు కాకతీయరాజుల కాలంలో నిర్మించబడినవి. ఒకటి రామప్ప రెండు లక్నవరం చెర్వులు ఉన్నవి. రామప్ప చెర్వు గణపతి దేవచక్రవర్తి కాలంలో 1213 క్రీ. శకంలో నిర్మించబడినట్లు పాలంపేట శాసనములో వ్రాయబడింది. ఈ చెరువు క్రింద నాలుగు వంటకాలవలు 15 మైళ్ళ వరకు భూమిని సాగుచేస్తవి. దాదాపు 9 వేల ఎకరాల భూమి ఈ చెరువు క్రింద సాగులోఉంది. రెండవది లక్నవరం. ఇది ములుగుకు పద మూడు మైళ్ళ దూరంలో ఉంటుంది. రామలక్ష్మణులు ఇద్దరి పేరున యీ చెర్వుల నిర్మాణం జరిగినవనిచెప్తారు. ఈ చెరువుని మొదట్లో లక్ష్మణచెర్వు అనేవారట. తరువాత లక్నవరం అయింది. మూడు కొండ లోయలను చిన్నచిన్న కట్టలద్వారాకట్టి ఈ చెర్వు తయారు చేయబడింది. దీని క్రింద 13 వేల ఎకరాల భూమి సాగైతుంది. ఇక్కడి ప్రకృతి దృశ్యాలు కడుమనోజ్ఞంగా ఉంటాయి. చరిత్రకారులకు, కవులకు, కళాకారులకు, టూరిస్టులను యీ ప్రదేశం బాగా ఆకర్షిస్తుందని చెప్పవచ్చు. ఈ పెద్ద చెర్వులుకాక యీ బ్లాకులో అనేక చిన్నచిన్న నీటి వనరులున్నవి. సి. డి. కార్యక్రమం ప్రారంభమైన తరువాత నీటి వనరులు అభివృద్ధికై గట్టి శ్రద్ధ తీసుకోవటం జరిగింది. అనేక కుంటలు చిన్న చెరువుల మరమ్మతులు జరిగినవి. దాదాపు అరవైకిపైగా నీటి వనరులకి సంబంధించిన పనులు ప్రభుత్వం ప్రారంభించింది. వాటిలో 40 కి పైగా పూర్తిఅయినవి. మిగతావాటి పని జరగతూఉన్నది. వీటి క్రింద మూడు వేల ఎకరాల ఆయకట్టు సాగుకు రాగలదు. దాదాపు రెండులక్షల రూపాయలు రెండు సంవత్సరాలలో నీటి పారుదల కార్యక్రమం క్రింద యీ ప్రాంతంలో ఖర్చు చేయటం జరిగింది.

ఈ తీరుగా ములుగు సి. డి. బ్లాకులో ప్రథమ పంచవర్ష ప్రణాళికలో దాదాపు ఇరవై రెండు లక్షలరూపాయిల ఖర్చుచేసి వివిధ ప్రజాభ్యుదయ కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది. ఆంధ్రరాష్ట్ర అవతరణ తరువాత ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ములుగు సి. డి. బ్లాకును స్టేజ్ రెండు బ్లాకుగా మార్చినేళారు. ఇప్పుడు వరంగల్లు జిల్లాలోఉన్న ఒకే ఒక స్టేజ్ 2 బ్లాకు ఇదే. ప్రస్తుతం ఈ బ్లాకులో మూడు గ్రామాలు వరంగల్లు తాలూకావి మినహాయించారు. ఇప్పుడు యీ బ్లాకులో 54 గ్రామాలున్నవి, ఈ 54 గ్రామాలలో ద్వితీయ ప్రణాళికలో సంవత్సరానికి లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో 5 లక్షలు ఖర్చు చేస్తుంది- ఇప్పటికి గత రెండు సంవత్సరాల్లో రెండు లక్షలు ఖర్చు అయినవనే చెప్పవచ్చు.

ఒకనాడు నిరాశ నిస్పృహలతో, దారిద్ర్యం, అజ్ఞానం, మలేరియా అనే శత్రుత్రయంతో బాధపడుతూ అంధకారంలోనున్న ప్రజలు యిప్పుడు మేల్కొన్నారు. ఈ శత్రుత్రయం అనే తమస్సులను నేటాడారు. వాటిపై విజయం సాధించారు. ఆరోజులలో ములుగు తాలూకాలో ఒక రెవిన్యూ అధికారి తహసీల్దార్గా కొందరు పోలీసు ఉద్యోగులు మాత్రమే ఉండేవారు. వారు ప్రజలపై అధికారం చేయటానికి ఉండేవారు. నేడు ములుగు బ్లాకులో ఒకబి.డి.వో., ఒక వైద్యశాఖాధికారి, ఒక పశువైద్యశాఖాధికారి, ఒక వ్యవసాయశాఖాధికారి, ఒక సాంఘిక విద్యాశాఖాధికారి, ఒక సాంకేతిక అధికారి, వీరుకాక అనేకమందిఇతరసిబ్బంది కుటీరపరిశ్రమల అధికార్లు, సహకార సంఘాల వారు, చేనపరిశ్రమల వారు, ఉపాధ్యాయులు, గ్రామ సేవకులు, సేవికలు, సాంఘిక సంక్షేమశాఖ వారు, ఇంకాఇంకా ఎంతమందో ఉద్యోగ బృందం ఉన్నారు. వీరంతా ప్రభుత్వ ఉద్యోగులు. ప్రజల సేవ చేయటానికిఉన్నవారు. వివిధ రంగాలలో ప్రభుత్వము తలపెట్టిన ప్రజాభ్యుదయ కార్యక్రమాలను అమల్లో పెట్టి శాస్త్రీయ పద్ధతులలో ప్రజల ఆర్థిక సమస్యలను పరిష్కరించి, ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచి తద్వారా దేశ కల్యాణానికి పాటుపడటమే వారి ముఖ్య కర్తవ్యం. ఇది నాటికి, నేటికి ములుగులో వచ్చిన మార్పు. ఆనాడు ములుగు అడవులతో నిండి, నిరాశ అంధకారంతో ఉండేది. నేటి ములుగులో ఆశాజ్యోతి కనిపిస్తుంది; వెలుగు కనిపిస్తుంది. ఈ వెలుగులో అర లక్ష మంది ప్రజలు విజయ పతాకతో సాగిపోతున్నారు ... ...

("గత పది పదకొండు సంవత్సరాలలోతప్పులు ఏమైనాచేసినా చాలా వేగంగా అభివృద్ధి సాధించామని చెబుతున్నాను. ఈ పది సంవత్సరాలలోనూ నవ భారత నిర్మాణానికి పునాదులు వేయటం జరిగింది"

—1958 అక్టోబరులో హైదరాబాదులో ప్రధాని నెహ్రూ.)

నల్లగొండజిల్లాలో సమాజ వికాస కార్యక్రమం

1953 అక్టోబరు 2 వ తేదీన నల్లగొండ జిల్లాలో దేవరకొండ, పెద్దవూర, మిరియాలగూడెం, అనే మూడు బ్లాకులలో సమాజ వికాస కార్యక్రమం ప్రారంభించబడింది. ప్రతి గ్రామానికి ప్రణాళిక నిర్దేశించుకొనుటలో తోడ్పడటం, గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అనువైన సమన్వయ కార్యక్రమం తయారుచేయటం యీ ఉద్యమం యొక్క ప్రధానాశయం. ఇప్పుడు జిల్లాలో బ్లాకుల సంఖ్య 9 కి పెరిగింది. యిందులో 5 ప్రథమదశ బ్లాకులు, మూడు కమ్యూనిటీ అభివృద్ధి బ్లాకులు, ఒకటి విస్తరణ పూర్వస్థితిలోవున్న బ్లాకు. అవేవంటే: 1. మిరియాలగూడెం సి. డి బ్లాకు. 2. దేవరకొండ సి. డి. బ్లాకు. 3. పెద్దవూర సి. డి. బ్లాకు. 4. భువనగిరి పంచాయితీ సమితి బ్లాకు - ప్రథమ స్థాయి బ్లాకు. 5. సూర్యాపేట ప్రథమ స్థాయి బ్లాకు. 6. నకిరేకల్లు ప్రథమ స్థాయిబ్లాకు. 7. చౌటుప్పల " " 8. చింతపల్లి " " 9. నారాయణపురం వి. వూ. బ్లాకు.

మిరియాలగూడెం, దేవరకొండ, పెద్దవూర అనే మూడు బ్లాకులను ప్రభుత్వం నాలుగు బ్లాకులుగా పునర్విభజించటంతో చింతపల్లి ప్రథమ స్థాయి బ్లాకు, నారాయణపురం వి. వూ. బ్లాకు ఏర్పడినవి. ఈమారు 1958 సెప్టెంబరుతో అంతమైన అర్థ సం॥లో జరిపింది. ఈ తొమ్మిది బ్లాకులను లెక్కవేసుకుంటే యింతవరకు జిల్లాలో సమాజ వికాసోద్యమం 627 గ్రామాలకు విస్తరించింది. అంటే 2987 చ. మై. విస్తీర్ణములోగల 62,50,000 జనాభాకు యీ ఉద్యమ ప్రభావం సోకింది. జిల్లా మొత్తంలోని గ్రామాలలో 55 శాతం, గ్రామీణ జనాభాలో 55 శాతం, విస్తీర్ణంలో 55.5 శాతానికి యీ కార్యక్రమాలు వ్యాపించాయి.

సాధించిన ఫలితాలు

1958 సెప్టెంబరుతో అంతమైన అర్థసంవత్సర కాలంలో యీ కార్యక్రమం ద్వారా వివిధ రంగాలలో సాధించబడిన ఫలితాలు దిగువ పేర్కొనబడినవి.

1. పంపిణీచేసిన ఎరువులు 34489 మణుగులు 2. పంపిణీ చేసిన మేలు రకం విత్తనాలు 10749 మణుగులు. 3. జరిపిన వ్యవసాయ ప్రదర్శనాలసంఖ్య 5485 4. అదనంగా యిరిగేషన్ వసతి లభించిన భూమి 1234 యకరాలు. 5. సప్లయి చేసిన మేలు రకం జాతి పశువులసంఖ్య 68. 6. సప్లయి చేసిన మేలురకం పశుల సంఖ్య 328. 7. గ్రామీణ ప్రాంతాల మరుగు దొడ్లు 978. 8. మంచినీటి బావులు - నిర్మాణం 189. 9. మంచి నీటి బావులు - మరమ్మతులు 575. 10. వయోజన విద్య 2009.

వ్యవసాయం

బ్లాకు ప్రాంతాల జనాభాలో 85 శాతం వ్యవసాయంపై జీవించే వారు అయినందున యీ వృత్తికి సమాజ వికాస కార్యక్రమంలో అధిక ప్రాధాన్యము యివ్వబడింది. వ్యవసాయ కృషిని తీవ్రం చేసి, అధికోత్పత్తికి అవకాశం కలుగజేయుటకై రసాయనిక ఎరువులు, మామూలు ఎరువులు, మేలు రకం విత్తనాలు, నవీన ఉత్పత్తి విధానాల అనుసరణ, ప్రత్యక్ష ప్రదర్శనలు మొదలగు కార్యక్రమాలకు ప్రోత్సాహం యివ్వటం జరిగింది. మేలు రకం విత్తనాలు రసాయని ఎరువులు, కంపోస్టు, పచ్చి ఎరువులు, క్రిమిసంహారక ద్రవ్యాలు వగైరావాడటం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులుచాలా వరకు గుర్తించారు. అన్ని బ్లాకులలోనూ పచ్చి ఎరువులవాడకం ఒక ఉద్యమ స్థాయిలో ప్రచారం చేయబడింది. ఈ అర్ధ సంవత్సర కాలంలో 5158 యకరాల్లో వరి సాగుపద్ధతి అమలు పరచబడింది. వ్యవసాయోత్పత్తిని అధికం చేయటానికి కంపోస్టు ఎరువు అతి ప్రధానమైనది కనుక 7197 కంపోస్టు గుంటలు త్రవ్వబడినవి. మిరియాలగూడెం, దేవరకొండ, సూర్యాపేటలలో రైతులకు విత్తనాలు సప్లయి చేయుటకు 3 బీజక్షేత్రాలు నెలకొల్పబడినవి. ఈ సంవత్



మణిపూర్ గృహిణి పంటకాలంలో వడ్లు దంపుతున్న దృశ్యం. మణిపూర్ మహిళలు శ్రమించి అన్ని పనులూ చేసుకొంటారు.

అణ్యశాస్త్రసమితి ప్రధాన కార్యదర్శి దాగ్ హామర్షెల్డు (ఎడమ) సమితి జనరల్ అసెంబ్లీ 13 వ సెషన్ అధ్యక్షుడైన డా॥ చార్లస్ మాలిక్ (లెబనాన్)తో ముచ్చటిస్తున్నప్పటి చిత్రం.

స్టాండర్డ్

...అత్యుత్తమమైన దేశీయ బ్యాటరీ

★ అసలైన గట్టి రబ్బరు కేసు
★ సింథెటిక్ సెపరేటర్లు
★ 'స్టాండర్డ్' ఎస్. పి. 58 ఎల్లాయ్ గ్రిడ్
★ సవిన సాంకేతిక అంశములు
★ క్రొత్త కాట్లు మరియు ట్రక్కులలో మొదట చేర్చే ఉపకరణములతో అమర్చబడుతూన్నది



ఈ విశేషాంశములు అన్నీ ఉన్నా, ధర హెచ్చు కాదు!

స్టాండర్డ్ — వేసుగాంచిన 'పిజి' బ్యాటరీలను మరియు 'ప్రిటెక్స్' సెపరేటర్లను తయారు చేయువారిచే చేయబడే బ్యాటరీ!

స్టాండర్డ్ బ్యాటరీస్ లిమిటెడ్, బొంబాయి

ఆటోమొబైల్ బ్యాటరీలకు డిస్ట్రిబ్యూటర్స్:
ఐ. ఎ. ఇ. సి. (హైదరాబాద్) లిమిటెడ్, గన్‌ఫౌండ్రి, హైదరాబాద్ (ద)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

దిగువ పేర్కొన్న పనికి అర్హులైన రిజిస్టర్డు కంట్రాక్టర్ల వద్ద నుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	వివరములు	కంట్రాక్టు మొత్తం	ప్రైజరిచలానా రూపంలో బయానా ధనం	పనిపూర్తి చేయవలసిన కాలపరిమితి	టెండర్లు స్వీకరించుతుది గడువు
1.	మహబూబునగర్ జిల్లాలో ఆర్. డి. యస్. మెయిన్ కాలువ 42 వ మైలు లో 2208 చైను వద్ద ఆర్.సి.సి. అక్విడెక్ట్ నిర్మాణం.	రూ. 3,40,000	8,500	1959 జూన్ 15 వ తేదీ	1958 డిసెంబర్ 15 వ తేదీ సా॥ 3 గం॥ లు

గమనిక :- 1. కంట్రాక్టు పద్ధతి — పూర్తి కంట్రాక్టు
2. టెండరు పత్రములు, యితర వివరములు 5-12-58 తేదీ నుండి ఆఫీసు పనిచేయు వేళలలో పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు, టి. ఐ. పి. కార్యాలయము నుండి పొందవచ్చును.

సం. సూపరింటెండింగ్ ఇంజనీరు
తెలంగాణా ఇరిగేషన్ ప్రాజెక్టుల సర్కిల్.

రేడియో

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

మంగళవారం, డిసెంబర్ 2

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని 7-00 హైదరాబాద్ బి వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 హైదరాబాద్ బి వలె. 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాద్ బి వలె, 1-00 బాపూరావుజోషీ: హిందూస్థానీ గాత్రసంగీతము, 1-30 హైదరాబాద్ బి వలె, 2-15 ఉ-వా, 2-20 పాఠశాల విద్యార్థులకు (ఉర్దూ), 2-50 సితార్: లయవిద్వాంసుడు, 3-00 హైదరాబాద్ బి వలె 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6.05 హైదరాబాద్ బి వలె 6-15 కన్నడమున కార్యక్రమము, 7-00 హైదరాబాద్ బి వలె, 7-15 మరాఠీలో కార్యక్రమం, 7-30 శాయిర్ కి జబాన్ సే-స్వీయకవిత (ఉర్దూ) శాలీజ్ రజాకీ, 7-40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ). 7-45 హైదరాబాద్ బి వలె, 9-15 ఉ-వా, 9-30 పాదీకాసుస్థా నాటిక (ఉర్దూ) రచన: "ఆవారా", 10-00 బాపూరావు జోషీ: హిందుస్థానీ గాత్రసంగీతము, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తె-వా, 7-15 ప్రపంచం సీతారామ్: వేణువు [విజయవాడ నుండి రిలే], 7-45 హైదరాబాద్ ఎ వలె, 8-00 అం-వా, 8-15 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి-

30.86మీ (9720 కిలోసై)

మ॥ 12-30 టి-జి-ఎస్- వీరరాఘవాచారి, 1-00 హైదరాబాద్ ఎ వలె 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-50 తె-వా, 2-00 వాద్య సంగీతము [భ], 2-20 టి-జి-ఎస్- వీరరాఘవాచారి, 2-50 హైదరాబాద్ ఎ వలె, 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడనుండి రిలే), 3-30 విరామసంగీతము, 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రముఖ స్త్రీ పాత్రలు: అనసూయ ప్రసంగము, పాఠశాలలనుండివచిన్న వార్తలుబృంద గానము, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4968 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? చంద్రలోకం బాపిరాజు గేయం, వ్యవసాయ గోష్ఠి: ఈ మాసములో పప్పుదినుసులు వి. వెంకటరామయ్య. ఫిల్ముగీతము (భ), మన హాస్యగాళ్ళు, గొల్ల కలాపములో అయ్యవారు ప్రసంగం, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము భాస్కరరామాకాయణ సుందరకాండమునుండి పుణలశేషం ఎ. మల్లికార్జునయ్య. 7-30 రాలలిత్ సంగీత్, 7-45 వాద్యస్వరం [భ], 8-00 శ్రోతలు కోరిన పాటలు [భ]. 8-30 మైసూరు సదాశివరావుకృతులు వింజమూరి వరదరాజ అయ్యంగార్ 9-00 అం-వా, 9-15 'సాహిత్యనందిని' (విజయవాడనుండి రిలే), 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని చిలకలపూడి వెంకటేశ్వరశర్మ బృందము, 7-00 తె-వా, 7-15 ప్రపంచం సీతారాం: వేణువు, 7-45 సంగీతశిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 లలిత సంగీతం [ఎ-భ] 1-30 వేణువు [భ], 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకువిశ్వాంతరయాత్ర: చంద్రమండల ప్రయాణము ప్రసంగము బి.ఎస్.ఎం. దత్, హిందీపాఠం, 3-30 ఎస్. అణ్ణామలై నాయకర్, 3-45 ఉన్నతపాఠశాలవిద్యార్థులకు హైదరాబాద్ నుండి రిలే], 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 రాగరసము: జేహాగ్, 8-00 ప్రపంచం సీతారామ్: వేణువు, 8-30 లలితసంగీతము [భ], 9-00 అం-వా, 9-15 "సాహిత్య నందిని" కథానిక రచన: ప్రయాగ కోదండరామశాస్త్రి, 9-30 ఎ ఐ ఆర్ వాద్య బృందము. 10-00 ఎస్. అణ్ణామలై నాయకర్, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

వరంగల్‌లో 'హరేరామ నామ' క్రతువు

23 నుండి 28 వరకు నిర్వహణ

వరంగల్, నవంబర్ 29

ఈనెల 23 నుండి 28 వ తేదీవరకు వరంగల్ నగరంలో హరే రామనామ మహా క్రతువు భగవత్ గీతాప్రచారక పరిషత్తువారి ఆధ్వర్యమున పెద్దఎత్తున నిర్వహింప బడినది. ఈ ఉత్సవాలకు పట్టణ మున్సిపాలిటీవైస్ మజా చందా కాంతయ్యగారు ప్రారంభోత్సవము చేశారు. సమావేశాలకు స్థానిక మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ వి. చ. రఘునాథాచార్యులవారు అధ్యక్షత వహించిరి. కేంద్ర సంస్కృత కౌన్సిల్ ఇనస్పెక్టర్ కందాలై రంగాచార్యులు శ్రీ విశ్వనాథ వెంకటేశ్వర్లు శాస్త్రి అమరవాది వెంకటనరసింహాచార్యులు చిలుకమర్రి రామానుజాచార్యులు ఈ సభలందు ప్రసంగించారు. పరిషత్తు సభ్యులకు నిర్ణీత స్తోత్రముల పరీక్షలు జరుపబడి విశ్వనాథ వెంకటేశ్వర్లుగారిచే బహుమతులు ఇవ్వబడినవి. హైస్కూలు మిడిల్ స్కూలు విద్యార్థులకు బాలకాండ అయోధ్యకాండ పరీక్షలు జరుపబడి రాష్ట్ర హోంమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిచే బహుమతులు ఇవ్వబడినవి. ఈ బహుమతి ప్రదానోత్సవానికి చెరుకు కాంతయ్య అధ్యక్షత వహించారు. రామనామ సప్తప్రహార మహోత్సవములను గీతాప్రచార పరిషత్తు సేవాదళ నిర్వాహకులు ముడుంబై రామానుజాచార్యులు ప్రారంభించిరి. శ్రీ వి. రామచంద్రి శె. కాశీనాథ, వి. కోట్లింగం, వీరప్పయ్యాచారి, భాస్కరాచారి వరుసగా త్యాగరాజ, భక్తరామదాసు, కబీరు, యశోదకృష్ణ ఏకపాత్రాభినయంచేసి ప్రేక్షకుల రంజింప చేశారు. ఈ ఉత్సవాల సందర్భంగా దేశక్షేమానికై విష్ణుసహస్రనామ, లక్ష్మీఅష్టోత్తర భగవత్ గీతపురుషోత్తమప్రాప్తి యోగం స్వాహాకారములతో జరుపబడినవి.

26 వ తేదీనాటిరాత్రి రామనామ సంకీర్తనము బాణసంచా కాల్పులతో రథోత్సవం జరుపబడినది.

భూగోళపు ఇరుసుపై గల శక్తులు

సోవియట్ శాస్త్రజ్ఞుని పరిశోధన

మాస్కో, నవంబర్ 29

ఇంతవరకు కనుగొనబడనటువంటి కొన్ని శక్తులు పరిభ్రమించే భూగోళపు ఇరుసుపైగలవని పుల్కోవో ఖగోళ పరిశోధనాలయానికి చెందిన ప్రొఫెసర్ నికోలై కోజిరేవ్ కనిపెట్టేరు. చంద్రగ్రహంలో అగ్నిపర్వత ప్రేలుడునుగూర్చి కూడా యిటీవల కనుగొన్నదీయనే.

1949లో కోజిరేవ్ ఖగోళశాయాచిత్రాల ద్వారా, తర్వగా తిరుగుతున్న బృహస్పతి, శని గ్రహాలగురించి చాల వివరాలు సేకరించారు. భూమి యొక్క ఉత్తరార్ధగోళంవలెనే, యీ గ్రహాల ఉత్తరార్ధగోళాలు దక్షిణార్ధగోళాల కంటె ఎక్కువగా అణచబడివున్నవని నిరూపించబడింది. పరిభ్రమిమించే గోళాల ఇరుసులు వెంబడి పనిచేస్తున్న ప్రత్యేక శక్తులున్నాయని ఆయన ఒక అభిప్రాయానికి వచ్చారు. కాలగమనంవల్ల యీ శక్తులు పుట్టవిస్తున్నాయి. ఈ శక్తులు భూతలంపై కానగునని పుల్కోవో ఖగోళ పరిశోధనాలయంలో జరిగిన పరిశోధనల ఫలితంగా నిరూపించారు. ఈ శక్తులను కొలవెత్తే ప్రత్యేక పద్ధతి (దీనిని ఆయనే సూచించారు) ఉత్తర ధ్రువ మండలంలోనూ, క్రిమియాలోనూకూడా ప్రయోగించ బడింది.

నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు శ్రీ జె-వి- నరసింగరావు డిసెంబరు 1వ తేదీన కారులో నిజామాబాద్ వెళ్తారు, అలీసాగర్ సందర్శించి, తిరిగి వారు 2వ తేదీ ఉదయం హైద్రాబాదు వస్తారు.

పాఠశాలలో చేర్చుకోడానికి లంచాలు!

అయిజ ఉన్నత పాఠశాల వ్యవహారాలు

[మా-వి]

గద్వాల, నవం 30

గద్వాల తాలూకాలోని అయిజ గ్రామంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ వర్గమూ నిర్వాహక కమిటీ బృందములూ విద్యార్థులపట్ల అత్యంతకరకరంగా ప్రవర్తిస్తూ విద్యార్థులవిద్యాభ్యాసమునకు విఘ్నకారకమగుచున్నట్లు తెలుస్తున్నది.

విద్యార్థులూ, విద్యార్థుల తండ్రులూ విద్యామంత్రికీ, విద్యాశాఖ డైరెక్టరుకు, జిల్లా విద్యాశాఖాధికారికీ, గద్వాల తాలూకా స్కూళ్ళడిప్యూటీ ఇనస్పెక్టరుకు మహజర్లు పంపుకొన్నప్పటికీ ప్రయోజనము కలుగలేదట పాఠశాల ఉపాధ్యాయ బృందమేకాక అచ్చటి పోస్టల్ అధికారులు కూడా తమ బాధ్యతలను నిర్లక్ష్యంచేసి విశృంఖలంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించబడుతున్నది.

అసలుసంగతి ఇది: జిల్లా విద్యాశాఖాధికారుల ఆదేశ ప్రకారం అయిజ ఉన్నత పాఠశాలలో 14-7-58 వ తేదీన ప్రైవేటుగా ఆరవ తరగతిలో చేరదలిచిన విద్యార్థులు దరఖాస్తులిచ్చుకోవాలని చేసిన హెడ్మాష్టరుప్రకటన చూసుకొని కొందరు విద్యార్థులు దరఖాస్తులు పెట్టుకున్నారు. 16-7-58 నాడు ప్రయివేటు పరీక్షలో పాల్గొనే విద్యార్థులలో ఒకరిని ఆపాఠశాలలోని ఉపాధ్యాయులుకొందరు పిలుచుకొని పోయి ప్రయివేటు అభ్యర్థులను ఉత్తీర్ణులను గావించుటకుగాను మొత్తము ఆరుగురు టీచర్లకుగాను కొన్ని వందల రూపాయలు (లంచం!) యివ్వవలసిన దని సామదాన భేదోపాయముల ద్వారా ప్రయత్నించినారట. జులై 28 నాడు ప్రయివేటు విద్యార్థులకు పరీక్షలు జరుగునని ప్రకటించి, చుట్టుపట్ల గ్రామాలనుండి విద్యార్థులుఅయిజ గ్రామం చేరగా 23 తేదీనాడు కాక, 24 వ తేదీనుండి 26 వరకు పరీక్షలు జరిపినారు. ఉపాధ్యాయుల ఒడింబడికలకు అంగీకరించిన విద్యార్థులకు బాహాటంగా పరీక్షల సందర్భంలోనే అన్నిరకముల సహాయములు ఉపాధ్యాయులే కావించినారట.

పరీక్షల అనంతరం 6 వ తరగతిలో చేర్చుకొన్న కొందరు విద్యార్థులను 12-8-58 తేదీనుండి 28-8-58 తేదీవరకు ఉంచుకొని ప్రతిదినము డబ్బు విషయమై పీడించడం జరిగితే కొందరు పెద్దవారు వెళ్ళి ఉపాధ్యాయులను డబ్బు యేమిటని నిలదీసి విచారించారు ఉపాధ్యాయులుకొందరు చేతులుపట్టుకొని బయట పెట్టవద్దని మొరపెట్టుకొన్నారని కాని తర్వాత 30-8-58 తేదీనాడు ఆవిద్యార్థులను హాజరుపట్టిక నుండి తొలగించి పుస్తకాలతో బయటికి గెంటి పంపివారనీ తెలుస్తున్నది. ఆ విద్యార్థుల తండ్రులు హెడ్మాష్టరును విచారించగా ఆ విద్యార్థులకు మార్కులుసరిగాలేనందున జిల్లావిద్యాశాఖాధికారులు పాఠశాలలో చేర్చుకొనరాదని ఆర్డరుపంపినట్లు జవాబు యిచ్చారు. ఆ విద్యార్థుల తండ్రులు అయిజ విద్యాకమిటీ అధ్యక్ష కార్యదర్శులకు మహజర్లు పెట్టుకున్నారు. కార్యదర్శి (హెడ్మాష్టరు) అలజడి చేయవద్దని మళ్ళీ చేర్చుకోబడుదురని మభ్యపెట్టి మూడుమాసముల పరీక్షలు జరిగిన తర్వాత ఇప్పుడుసాధ్యం కాదని విద్యార్థులను హతాశులను చేసినారట

ఈవిషయంలో న్యాయం కలిగించాలని విద్యార్థుల తలిదండ్రులు పాఠశాల కమిటీ అధ్యక్షులకు మహజరును రిజిష్టరుద్వారాపంపుకొన్నారు దానికి సమాధానంగా పోస్టులురశీదుమాత్రం ముట్టినది. అందుపై అధ్యక్షులవారి సంతకం తల్లక్రిందులుగా చేయబడియున్నది! పోస్టల్ అధికారులు కూడా ఆ రశీదు పైన పోస్టుముద్రగానీ తేదీ గానీ వేయలేదు!

.....

యాత్రిక సౌకర్యాలకై కమిటీ

హైద్రాబాద్, నవం 30

రాష్ట్రంలోని యాత్రికులను ఆకర్షించుటకై ప్రభుత్వం చేస్తున్న వివిధ కార్యకలాపాలను తగు విధంగా సమన్వయ పరచుటకుగాను ప్లానింగ్ శాఖ మంత్రి అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించాలని ప్రభుత్వం నిశ్చయించింది. అధ్యక్షుడుకాక యీ సంఘంలో అనధికారులతో సహా 10 మంది సభ్యులుంటారు.

డా॥ పట్టాభి జన్మదినోత్సవం

పామర్రు, నవం 30

శ్రీ భారతీ సమితి ఆధ్వర్యమున నవంబరు 24 వ తేదీన డాక్టరు శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య జన్మదినోత్సవం జరిగింది. శ్రీ టి. వీరాంజనేయులు సభకధ్యక్షత వహించారు. శ్రీయుతులు కోగంటి దుర్గామల్లికార్జునరావు, చాగంటి శరభసాళ్వం, టి. తిరుమలరావు శ్రీ పట్టాభి ప్రతిభా విశేషములను గురించి ప్రసంగించారు. వారి శాయురారోగ్యైశ్వర్యముల నొసంగగలందులకు భగవంతుని ప్రార్థించారు.

లేఖావళి

విశ్వవిద్యాలయ చట్టములు - ఒక సూచన

ఆర్యా!

ప్రస్తుతమున్న ఛార్టరుకు బదులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు ఒక చట్టము ప్రస్తుతమున ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల చట్టములకు కొన్ని సవరింపులు మన రాష్ట్ర అసెంబ్లీలో పరిశీలనలో వున్నవి.

కొందరు స్వలాభేచ్ఛాపరులు తప్ప, అందరూ కోరుతున్నది రాష్ట్రంలోని అందరిమధ్య భావైక్యత. భావానికి మూలము విజ్ఞానము. అట్టి విజ్ఞానాన్ని వెదజల్లే వాటిలో ముఖ్యమైనవి విశ్వవిద్యాలయములు. రాష్ట్రంలోని అన్ని కళాశాలలను ఒకే విశ్వవిద్యాలయ ఛాయలలోకి తెచ్చుట ద్వారా విద్యార్థులలో ఏకత్వము సాధించుటేగాక వారిద్వారా రాష్ట్రములోని అన్ని ప్రాంతాల వారిమధ్య భావైక్యతకు గూడా దోహదమగును. అందువలన రాష్ట్రంలోని అన్ని కళాశాలలను ఉస్మానియా విశ్వవిద్యాలయపు ఆధ్వర్యములోనికి తేవలయును. ప్రస్తుత ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయములను రెసిడెన్షియల్ విశ్వవిద్యాలయములుగా రూపొందించవలెను. అప్పుడు తెలంగాణ ప్రాంతములోని వరంగల్లులో మరియొక రెసిడెన్షియల్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసుకొనవచ్చును.

ఉపాధ్యక్షుని నియామక విషయములో నామినేషన్ పద్ధతిని అభిలషింపదగినదే. ప్రజాస్వామ్య ప్రభుత్వాల ఏర్పాటుకు అవసరమైన ఎన్నికవిధానము విశ్వవిద్యాలయముల అధికారుల విషయములో విపరీత ఫలితములకే దారితీయగలదు అయితే ఈ నామినేషన్ పద్ధతివలన ఆశించిన ఫలితము కలుగాలంటే పూర్తి అధికారాలను ప్రభుత్వానికి వదలరాదు. అందువలన ప్రభుత్వము నలుగురు వ్యక్తులను, విశ్వవిద్యాలయ సెనేటు నలుగురు వ్యక్తులను ఎన్నిక ఎన్నికలు జరిపి ఎక్కువ ఓట్లువచ్చిన మొదటి ముగ్గురి వ్యక్తులలోను ఒకరిని గవర్నరు ఉపాధ్యక్షునిగా నియమింపవడ్డును ఈవిధముగా అత్యుత్తమమైన వ్యక్తి అటువంటి పదవిలో వుండుటకు అవకాశ మేర్పడును.

కాదమ్మ నాయకులు, ఈవిషయమైన చర్చలలో ఈ సూచనఅనుగూడ పరిశీలింతురని ఆశించుచున్నాను.

ఇట్లు
"శర్మ" మద్రాసు

మలేరియా నిర్మూలన పథకం

హైద్రాబాద్, నవం 30

మలేరియా నర్మూలన పథకంక్రింద హెడ్ క్వార్టర్సులో పర్యవేక్షక సిబ్బందిని పెంచుటకై 1-1-59 నుండి అదనంగా 11 పదవులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇవికాక యింకా 80 పదవులు కూడా మంజూరైనవి. ఈ పథకం క్రింద 5 ప్రాంతీయ హెడ్ క్వార్టర్స్‌లో వుండే ప్రజారోగ్య అసిస్టెంటు డైరెక్టరు పదవును కూడా చేరివున్నవి.

.....

లంబాడివాని హత్య

[స్వ-వి-]

వరంగల్, నవంబరు 30

నవంబర్ 20వ తేదీన తొర్రూర్ తండా గ్రామం వానియగు భూక్యా రెడ్డియా అనే లంబాడి వానిని గొంతుకోసి ఎవరో చంపినారు.

భూక్యారెడ్డియాకు ఒక స్త్రీతో ప్రేమ సంబంధం ఉన్నదనీ రెడ్డియ్యా ఆమెవద్దకువెళ్ళి తిరిగి తన గ్రామం వెళ్ళుతుండగా కొంతమంది అతనిపైబడి చంపారట. ఇంతవరకు ఏ విధమైన అరెస్టులు చేయబడలేదు. వర్ధన్నపేట పోలీసువారు యీ విషయంలో దర్యాప్తు చేస్తున్నారు.

.....

ధర్మాదాయ, పరిశ్రమల శాఖామాత్యులు శ్రీ ఎ. భగవంతరావుగారు డిసెంబరు 2వ తేదీ ఉదయం కారులో నాగార్జున సాగర్ వెళ్తారు. అక్కడినుండి సత్తెనపల్లి సందర్శించి, తిరిగి 4వ తేదీ ఉదయం హైద్రాబాదు వస్తారు. మళ్ళీ 5వ తేదీ మధ్యాహ్నం రైలుదేరి వరంగల్లు మీదుగా విజయవాడ వెళ్తారు. తిరిగి 8వ తేదీ రాత్రి ఆయన హైద్రాబాదు వస్తారు.

జాగ్రత్త! నకలును చూచి మోసపోవద్దు
సరియైన అసలు గుర్తులను చూచి కొనండి

★ ★ ★

త్రీ స్టార్స్ క్వీన్ బ్రాండి

తయారు చేయువారు దశరథ్ అండ్ కో, మైసూరు

మీరు కొనేముందు ముఖ్యమగు మూడు విషయములను గమనించండి.
సీసా మూతపై దశరథ్ అండ్ కో అండ్ ఇరాని మైసూరు
తెల్లని లేబిలుపై నలుపు మరియు బంగారు రంగుగల అక్షరములు.
తయారు చేయువారు

దశరథ్ అండ్ కో, మైసూరు
DASARATH & Co., MYSORE

అన్ని బ్రాండీ దుకాణములలో దొరకును.

104 వ సంయుక్త రోజు

కుటుంబములకు దివ్యమైన సందేశమునిచ్చు ఉత్తమకథావస్తువు

అనుపమ వారి

అత్తా ఒకింటి కోడలే!

తారలు: జగ్గయ్య, రమణారెడ్డి, రమణమూర్తి, పెరుమాళ్లు, కుటుంబరావు, గిరిజ, ప్రమీల.

సాగర్ — హైద్రాబాద్.
చిత్రా — సికింద్రాబాద్.
(Cima) — పూర్ణా రిలీజ్.

నేటి రాత్రి — నేటి రాత్రి

ఇంపైన సంగీతము, హృదయవిదారకమైన ఘట్టములతో నిండి స్త్రీ భక్తి, త్యాగములచూపు అత్యుత్తమ చిత్రము.

మాటలు, పాటలు :- శ్రీ శ్రీ.
సంగీతం :- టి. చలపతిరావు.
ఒకే పర్యాయము:
దీపక్ & రాజేశ్వర్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
మరియు
రాజరాజేశ్వరి - వరంగల్ - రమేష్ టాకీస్ - నిజామాబాద్.
ప్రభాత్ టాకీస్ - ఖమ్మంమెట్.
రాధాకృష్ణ టాకీస్ - మహబూబ్‌నగర్.
నవయుగ విడుదల.
(Trupix)

నేటిరాత్రి — నేటిరాత్రి

జలరుహా వారి

రాజనందిని

తా॥ అంజలి, ఎన్. టి. రామారావు, రేలంగి, గుమ్మడి, గిరిజ.

కమల్ — హైద్రాబాదు

నేడు: 6-0, 9-30 గం॥

(Cima) — శ్రీ నేషనల్ ఆర్ట్స్ పిక్చర్ విడుదల

నేటి రాత్రి

మినర్వా పిక్చర్స్

సారంగధర

రహత్ మహల్

హైద్రాబాదు

శ్రేష్ఠి డైరీ
1959

ప్రీమియర్	మీడియమ్	ప్యాకెట్
2=15 N. P.	1=25 N. P.	1=00 N. P.

కేంద్ర మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముల నూతన సమాచారములు, పోస్టల్, రైల్వే, విమాన సమాచారములు సూట్ వాల్యుయేషన్, రోర్టుఫీజు యాక్టు, ఇన్‌కంట్యాక్సు, సేల్స్‌ట్యాక్సు ఆక్ట్రాయి పన్నుల వివరములు మరియు మూడు రంగుల ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరముల మ్యాపులతో అందమైన ముద్రణతో వెలువడినవి.

వలయువారు :—

చందానారాయణ శ్రేష్ఠి

పబ్లిషర్సు & బుక్‌సెల్లర్సు

సికింద్రాబాద్- హైదరాబాద్- వరంగల్.

వేలం అమ్మకము

డివిజనల్ ఫారెస్టుఆఫీసర్, సౌత్ చాందా డివిజన్ (బొంబాయి రాష్ట్రము) నందు, 1958 డిశంబర్ 21, 22 తేదీలు ప్రతి రోజు ఉ॥ 11-0 గం॥ కు దిగువచూపబడిన అడవుల ఉత్పత్తి వస్తువుల వేలం జరుపబడును.

(1) సిరొంచ, రాజూర మరియు అహేరి రేంజుల స్టాండింగ్‌కోప్స్.
(2) మార్కండ రేంజి స్టాండింగ్ కైర్‌కోప్స్
(3) ధాబా, మార్కండ, అహేరి, సిరొంచ, రేంజుల ఫెల్ సామాగ్రి.
(4) అల్లపల్లి, పెడిగుండం, ధాబా, మార్కండ అహేరి, సిరొంచ, పిరిమిల్లి మరియు రేపనపల్లి రేంజులడిపో వస్తువులు.
(5) సిరొంచ రేంజ్ మరియు రాజూరారేంజ్ రోసాగ్రాస్, అడవుల లోని 19 చిన్న రకముల ఉత్పత్తులు.

పూర్తి వివరములకు దిగువ కార్యాలయములో సంప్రదించండి.

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్

చాందా తే॥ 18-11-58. సౌత్‌చాందా డివిజన్.

టెండరు నోటీసు

హైద్రాబాద్ జిల్లాకు గ్రీన్‌మాన్యూర్ విత్తనముల సప్లయిచేయుటకు టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు 22-12-1958 లోపు జిల్లా వ్యవసాయాధికారి, హైద్రాబాద్‌వారికి అందజేయవలెను.

టెండరు వివరములు నిబంధనలు జిల్లా వ్యవసాయాధికారి మరియు అగ్రికల్చరల్ అసిస్టెంట్లు, వికారాబాద్ మరియు తాండూరు వారినుండి పొందవచ్చును.

(సం) (మానిక్‌రావు కమ్‌కోలర్)

జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసర్.

హైద్రాబాద్ జిల్లా.

అద్భుతమయిన 8 వ సంయుక్త వారము

సంగీతా వారి **ఇంటి గుట్టు**

తారాగణం:- సావిత్రి, ఎన్. టి. రామారావు, రేలంగి, రాజసులోచన, పుష్పవల్లి, ఆర్. నాగేశ్వరరావు, గుమ్మడి, సూర్యకాంతం మరియు మహాంకాళి వెంకయ్య.

దిల్‌షాద్ హైదరాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.
మార్కండేయ- వరంగల్. హనుమాన్- రాయ్‌చూర్.
(Trupix) ఫ్రమియా విడుదల.

విజయవంతమైన 6 వ సంయుక్త వారము

ఏకైక కుటుంబములకు ఉత్తమ సాంఘిక చిత్రము

సుచిత్రా మందిర్స్

*** సవేర ***

తా॥ అశోక్‌కుమార్, మీనాకుమారి, బిపిన్‌గుప్త.

రాయల్ హైదరాబాద్. లిబర్టి హైద్రాబాద్.
(Trupix శ్రీసి కార్పొరేషన్ రిలీజ్.

నేటికాలపు సోవియట్ కవిత్వం

(స్వెత్లానా కొపలెంకో)

నేటికాలపు సోవియట్ గేయ, పద్యకవిత్వం— ప్రజల హృదయాన్ని, ప్రజల మనః ప్రవృత్తినీ, ఆశయాలను, ఆకాంక్షలను నిత్యం ఆప్రజలు కలగనే సుఖ సంతోషాలను ప్రతిబింబిస్తూ ప్రవహిస్తున్నది. బహుజాతుల సోవియట్ కవిత్వం, వస్తురీత్యా సుసంపన్నమై వివిధ సాహితీ రూపాలలో విశిష్టతను ఆర్జించుకొన్నది. తరతరాలుగా అనేక మంది కవులు తీరుతీరుల రచనలుచేసి, ఒక్కొక్కరు ఒక్కొక్క ఒరవడి పెట్టారు. కూటస్తులనిపించుకొన్న పూర్వకవులు అలెగ్జీ సుర్కోవ్, అలెగ్జాండర్ త్వార్డొవ్‌స్కీ, మైఖేల్ ఇసకొవ్‌స్కీ, గియోర్గీవి యెనిష్టే, పెత్రుజ్ బ్రోర్వా, మీర్జా తుర్స్ జాదేలను దేశభక్తి ప్రపూరితమైన జర్మన్ ఫాసిస్టు వ్యతిరేక సంగ్రామానంతరము సాహిత్యంలోకి అడుగుపెట్టిన యువకవులు సెర్గి ఆర్లోవ్, ముస్తాయ్‌కరీం, గెవోర్కే ఎమిన్, కాన్‌స్తాన్తిన్ వాసెల్కిన్ అనుగమించారు.

రానున్న సోవియట్ దేశ తృతీయ రచయితల మహాసభను దృష్టిలోపెట్టుకొని, కవులందరూ గడచిన మహాసభ తర్వాత తాము సాధించిన కృషిని ఇప్పుడు అంచనా వేసుకుంటూ, భావి కార్యక్రమానికి ఎదురు చూస్తున్నారు.

సోవియట్ కవుల కృతులలో విస్తృత కథావస్తువులూ, విశిష్టమైన ఊహా కల్పనలతోబాటు బహుజాతుల సోవియట్ సాహిత్యాలకు సంబంధించిన ప్రధాన సమస్యలు, ఆ సాహిత్యాల అభ్యున్నతికి దోహదం చేసిన వినూత్నరీతులు ప్రముఖంగా, స్ఫుటంగా కనుపిస్తున్నాయి.

"నా మాతృభూమి" అన్న నికొలాయే రుబ్‌త్సోవ్ రచన, వాసిలీఝుర వల్లోవ్ విరచించిన "బంగారు చాలు" రెండూ రష్యన్ రైతు జీవితాన్ని చిత్రిస్తూ, హృదయాన్ని కరగించే గేయ కావ్యాలు వీటిలో సుఖజీవనమును కోరుతూ రైతులు, విప్లవ మార్గాన్ని అనుసరించడం అభివర్ణిత మవుతున్నది. "బంగారుచాలు"—ఒక సైబీరియా కర్షకుని కరుణా విలమైన ఉద్విగ్న ప్రేమగాథ. తోటి గ్రామస్తుని భార్యను ప్రేమించిన ఆ రైతుకు, జారుల కాలపు రష్యా, శిథిలమైపోయిన పాతకాలపు కర్కశ చట్టాలు, దుర్మరణానికి గురికావలసి వచ్చిన శీలవతిఅయిన ఒక సుందరిద్వారా కనువిప్పు కలిగిస్తాయి. వ్యథిత హృదయుడైన ఆ రైతు, కావ్యానికి నాయక పాత్ర జీవిత దర్పణంలో శోకాలుమైన తన ప్రతిబింబాన్నేగాక, సామాజిక సంక్షోభాన్నంతటినీ దర్శించ గలుగుతాడు సామాన్య ప్రజలు పడుతున్న కఠిన కాల కష్టాలు, వారి దుర్భరబాధలు, విషతుల్యమైన జీవితం అతనికి ఒకనవీన తేజాన్ని కల్పిస్తాయి సాంఘికఅవినీతిని ఎదుర్కొనడానికితిరుగబాటుచేస్తాడు.

సోవియట్ కవిత్వంలో ఇంకా రెండవ ప్రపంచ యుద్ధపు భీషణ ప్రతిఘోషణ వినిపిస్తూనే వున్నది. యుద్ధకాలంలో ప్రజలు గురికావలసి వచ్చిన అగ్ని పరీక్షలను, ఈ అగ్ని పరీక్షలకు తాళి, ఆ ప్రజలు సాధించిన మహత్తర విజయాలను ఇంకా స్ఫురణకు తెస్తుంటాయి. అలెగ్జాండర్ త్వార్డొవ్‌స్కీ, సెర్గీ ఆర్లోవ్, మైఖేల్ దుదిన, అలెగ్జాండర్ మెజిరోవుల కృతులు.

శాంతి సాధనపట్ల సోవియట్ ప్రజలకున్న దీక్షాతత్పరతలు నిర్వివాదమైనవి; అఖండమైనవి. శాంతికులైన అసంఖ్యాక కార్మిక కర్షక ప్రజల, విజ్ఞానవంతులు, కళాప్రియం భావుకులైన సోవియట్ స్త్రీ పురుషులశాంతి ప్రియతను నేటికాలపు సోవియట్ కవిత సమృద్ధంగా చిత్రిస్తున్నది.

నవ నిర్మితిని ప్రోత్సహించే, ప్రస్తుతించే కవితలు

తనదేశం కోసం, తన ప్రజలతో పరిశ్రమించడంలోనే సోవియట్ మానవవర్తన ప్రదీప్త మవుతున్నది. యరొస్లావ్ స్మెల్యకోవ్ పద్యసంపుటి, పారిశ్రామిక నిర్మాణాలలో పనిచేసే కార్మికుల కృషిని ప్రస్తుతిస్తూ, మానవ వర్తనకు ఆ కృతిదిద్దుటలో శ్రమజీవనం వహిస్తున్న అగ్రగామి పాత్రను అభివర్ణిస్తున్నది ఆయన సృష్టించిన నాయక పాత్రలు,స్వతంత్రులైనసాహసికులు, తమ కృషిని అభిమానించే ఉదాత్త కార్మికులు పాదర దృష్టికి పరవళంచేసే ఉద్విగ్నతతో స్మెల్యకోవ్, తనకు జీవితంలో అత్యంతసన్నిహితులైన ఆకార్మికులను కావ్యప్రపంచంలో అవతరింప జేస్తాడు. "సిస్టుర ప్రేమ" అన్న కావ్యంలో ఫ్యాక్టరీలలో పనిచేసే యువతీ యువకుల ప్రేమను, దాని ఉగ్రతను ఆ ప్రేమికుల సఖ్యతనూ, సౌజన్యాన్నీ, సౌశీల్యాన్నీ, వారి ఆకాంక్షలను నిరూపిస్తాడు. ఆ తరవు మనుషుల ఆంతర్యాన్ని వాళ్లు నిత్యంకనే కలలను, ఆశిస్తున్న లక్ష్యాలను, సోవియట్ పరిపాలనా కాలంలో పరిణతికొచ్చిన ఒక వినూత్న మనః ప్రవృత్తినీ, అక్టోబర్ విప్లవ కాలంలో జన్మించిన ఆ తరవు మనుషులు దేశీయ పంచవర్ష ప్రణాళికల నెరవేర్పును ఎటువంటి ఉద్విగ్నతతో పనిచేసినదీ ఎట్టి అపూర్వ త్యాగాలు చేసినదీ యీ పద్య కృతులలో ప్రతిబింబిస్తున్నాయి. "విశ్రాంతి లేదు" అన్న కృతిలో వాసిలీ ఝురవల్లోవ్ ఆ తరువాతి యువతరాన్ని తీసుకున్నాడు. వీడుభూములను పంటచేలగా సస్యశ్యామలం చేస్తున్న యువతీ యువకుల అనల్పకృషిని కీర్తిస్తాడు యీ కవి దేశాన్ని ప్రేమించే "ధాతీపుత్రులూ" "ట్రాక్టర్ డ్రైవర్లూ", "ప్రెయిలర్ ఆపరేటర్లూ", "హార్వెస్టర్ కంబైన్లను" నడిపేవారూ, నవసృష్టిని చేసేవారూ యీ రచనలతో మెరుపులవలె, చాకులవలె కనుపిస్తుంటారు. కమ్యూనిస్టుపార్టీ పిలుపుయిస్తేచాలు, పంటకోతలకు యీ యువకులు ఎక్కడికంటే అక్కడికి దూరాలను భారాలను లెక్కించకుండా దూసుకపోతుంటారు. రచయితతోపాటు ఈ పాత్రలూ అవిశ్రాంతంగా నూతన విజయాలను సాధించాలన్న దృఢదీక్షతో నడుము వాల్చకుండా పనిచేస్తుంటారు. వీడు భూములలోని కఠిన జీవితాన్ని అతిశిశితంగా వర్ణిస్తాడు తన కల్పనలో వాసిలీ ఝురవల్యోవ్. ప్రకృతితో పోరాడుతూ యీ వీరులు-సృష్టికి ప్రతిసృష్టిచేస్తూ కొత్త బలాన్నీ చేవనూ చేకూర్చుకుంటారు.

కావ్యవస్తువులలో కొత్తదనం

కొత్త కవితలకు ఇతివృత్తాలవుతున్నది ప్రపంచ ప్రజలమధ్య శాంతి స్నేహాలతో వర్ధిల్ల గలగాలనే సోవియట్ ప్రజల సహజీవనాభిలాష ఆ ప్రజల యుద్ధవిముఖత, నేటి కవితలలో కెక్కి, శాంతికి నివాళు లెత్తుతున్నది. "ప్రపంచ వాసులకు" అన్న గీతికలో వ్లాదిమిర్ సొలుఖిన్, శాంతంగా బ్రతుకుతున్న ప్రజలమీద దాడికి దిగడాన్ని, యుద్ధోన్మాదాన్ని కఠినంగా నిరసిస్తాడు. అలెగ్జాండర్ ప్రొకొఫియేవ్ వ్రాసిన "ఇటాలియన్ గీతాలు" అలంకారిక కావ్యభాషలో వ్రాసిన మార్మిక కవితారీతికి చెందినదైనా "భారతదేశ సంచారం" అన్న ఇర్క్లీ అబషిడ్జే కృతిలాగే అంతర్జాతీయ స్నేహసంఘటనను వస్తువుగా తీసుకొన్న కొత్తరచన. "భారతదేశ సంచారం" అన్న యీ కృతి, సరళ కవితా రీతికి చెందిన హృదయంగమమైన ఆధునికసృష్టి.

అలెగ్జాండర్ ప్రొకొఫియేవ్ కవిత్వాలు భావగర్భితంగా వుంటాయి. దేశాభిమానాన్నే గాక ఆ కవితలు ఉత్తరరష్యా నిష్ఠురతను చిత్రిస్తాయి. ప్రొకొఫియేవ్ కావ్యజగత్తులో ప్రకాశ మానమయ్యే నదులూ, నిర్మల సరోవరాలు, కొండరాలి గుబురులూ, చిన్నచిన్న బెరీపండ్ల గుత్తులూ,చవుకు చెట్లూ, ఆ రమణీయ ప్రకృతి దృశ్యనే పథంమీద కనుపించే రష్యన్ పడచులూ, చదువరిని మంత్రముగ్ధం చేస్తాయి. ఇటలీని సందర్శించిన యీ కవిని, అక్కడి మనోహర ప్రకృతి, చారిత్రక స్థలాలు అన్నిటికన్న ముఖ్యంగా ఆ దేశవాసుల నిరాడంబరత, అయస్కాంతంలా ఆకర్షించాయి తన మనోహర అనుభవాన్ని "ఇటాలియన్ గీతాలలో" మాటలలో పొదిగి, అందని అవ్యక్త మాధుర్యానికి అక్షర రూపమిస్తాడు ప్రొకొఫియేవ్.

నేటి కాలపు సోవియట్ కవితలు తీవ్ర భావస్ఫోరకాలు. ఇటీవల వస్తున్న ప్రేమకవితలతోబాటు సుఖ సంతోషాలకు, స్నేహ సౌజన్యాలకు దారితీసే వెలుగులివి

——

నిషేధపుటుత్తర్వు

ఆంధ్రప్రదేశ్ శాసనసభా భవనానికి అరమైలు చుట్టుపట్ల ఎలాటి సమావేశాలు, ఊరేగింపులు, ప్రదర్శనలూ జరుగరాదని నిషేధిస్తూ నగర పోలీసు కమిషనర్ ఉత్తర్వు చేశారు. ఇదిడిసెంబరు 1 నుండి 7వ తేదీవరకు.

మన ప్రధానికి పిల్లలతోనే ఎక్కువగా కాలం గడపాలని ఉంటుంది. ఆ మధ్య జెకోస్లేవేకియా వెళ్ళినప్పుడు ప్రేగూలో పినీలు నెహూరును ఆయనకుమార్తె శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్నప్పటి చిత్రం.

మనదీపావళి వంటి అమెరికా 'థాంక్స్ గివింగ్‌డే'

(శ్రీ నాగేశ్వర ప్రసాద్)

భారత దేశంలో దీపావళి ఎటువంటిదో అమెరికాలో 'థ్యాంక్స్ గివింగ్ డే' (ధన్యవాద సమర్పణ పండుగ) కూడా అటువంటిదే. అమెరికాలో ఈ పండుగ చాల విరివిగా జరుపుకొంటారు దీపావళికి వలెనే ఈ పండుగకు కూడా స్వేచ్ఛకోసం మానవుని పోరాటమే అంతర్భావం.

అమెరికాలో 300 సంవత్సరాలకు పూర్వంనుంచి ఈ థ్యాంక్సు గివింగ్ డే పండుగ జరుగుతున్నది తమ అంతరాత్మకు తోచిన విధంగా స్వేచ్ఛగా దైవారాధన చేసుకొనే స్వేచ్ఛకోసం ప్లిమత్ రాష్ట్రంలోని ఒక కాలనీకి తొలిదొల్త వచ్చిన ఆంగ్లేయ వలసదారులు మొదట ఈ పండుగ జరుపుకొన్నారు. వీరు 1620 శీతాకాలంలో ఈ కొత్త దేశానికి వచ్చి ప్లిమత్‌లో ఈ కాలనీ ఏర్పాటు చేసుకున్నారు. ప్లిమత్, మేసచుసెట్సు రాష్ట్రంలో ఉన్నది.

వీరు వచ్చిన తొలి సంవత్సరం ఎన్నో కష్టాలు ఎదుర్కొవలసి వచ్చింది. వారెంతో ధైర్య సాహసాలతో వాటికి తట్టుకొన్నారు వీరిలో చాలమంది అంతకుముందు ఇటువంటి కఠిన వాతావరణానికి అలవాటు పడి ఉండనందున ఈ అటవీ ప్రాంతంలో రోగ, ప్రమాదాలకు గురై అసువులు బాసినారు తమ సందేశంలో మత సహన రాహిత్యం, ద్వేషాలవల్ల వాటిని తరిమివేయటం జరిగినందున ఎల్లాగయినా సరే ఈ కొత్త ప్రపంచములో స్థిరమైన ఆవాసం ఏర్పాటు చేసుకొని ఉండిపోవాలన్న కృత నిశ్చయాని కొచ్చారు

వారి తొలికష్టం ఫలితానికి వచ్చినప్పుడు సంతోష భరితులై సృష్టికర్త అయిన ఆ భగవానునిపట్ల కృతజ్ఞతా, విశ్వాసాలు వెల్లడించుకొన్నారు.

టర్కీ కోడి ఉదంతం

ఈ పండుగ సందర్భంలో విందుకు కావలసినదానిని వెతుకుకొని రావటానికి అప్పటి గవర్నరు కొందరిని అడవికి పంపగా వారు టర్కీ కోళ్ళను పట్టుకొచ్చారు. వీటి మాంసం ప్రత్యేక వంటకంగా వడ్డించబడింది. అనాదినుంచి ఈ పండుగకు టర్కీకోడి ముఖ్య భోజ్యంగా ఉండిపోయింది.

అయితే ఈ పండుగ దేశం అంతా ఒకరకంగా జరగలేదు. 125 సంవత్సరాలక్రిందట "గాడీస్ లేడీస్ బుక్" అనే మహిళా పత్రికలో ఆ పత్రికా సంపాదకురాలు శ్రీమతి హేల్ అనే ఆమె అన్ని రాష్ట్రాలలో ఒకేరోజున ఈ పండుగ జరగాలంటూ సంపాదకీయాలు వ్రాసింది. అంతటితో ఊరుకోలేదు. గవర్నర్లందరకూ ఈ విషయమై స్వయంగా ఉత్తరాలు వ్రాసింది. 1863 లో ఆమె ప్రెసిడెంట్ అబ్రహాం లింకన్‌కు కూడా ఈ విషయమై ఉత్తరం వ్రాసింది. ఆ ఉత్తరంతో పాటు, తొలి ప్రెసిడెంట్ జార్జి వాషింగ్టన్ ఈ పండుగ గురించి చేసిన ప్రకటన నకలు జతపరుస్తూ ఆయన అడుగుజాడను అనుసరించాలని ఆమె కోరింది ప్రెసిడెంట్ లింకన్ ఆమె కోరిక మన్నించి ప్రతి నవంబరు నెలలో చివరి గురువారం దేశం అంతటా ఈ పండుగ జరగాలని నిర్ణయించాడు. ఈ సంవత్సరం నవంబరు 27 న ఈ పండుగ అమెరికా అంతటా జరిగింది.

హిందూ దీపావళి సామ్యం

భారత దేశం అంతటా జరిగే దీపావళి పండుగకూ ఈ థ్యాంక్సు గివింగ్ డే పండుగకు చాల దగ్గర పోలిక ఉన్నది. ఆకురాలు కాలంలో తొలిపంట చేతికి వచ్చినమీదట భారత దేశం అంతటా దీపావళి పండుగ జరుగుతుంది ఆ రోజున ప్రార్థనలు, దీపాలంకరణలు మతాబాలు కాల్పులతో ఆనందోత్సాహాలు వెల్లి విరుస్తుంటవి. రైతులు కష్టించి పొలాలు దున్ని ఫలసాయం చేతికి వచ్చిన మీదట ఈ పండుగ వస్తుంది. ఆనాడు రైతులు సంతృప్తి హృదయాలతో అనందంతో గడుపుతారు.

అట్లానే థ్యాంక్సు గివింగ్ డే పండుగ కూడా పంటలు పండి వచ్చిన కాలంలోనే వస్తుంది. అడుగాలపు కష్టం ఫలించిన సంతోష సమయాన తమ దైవభక్తి, విశ్వాసాలు వెల్లడించుకోటానికేగాక. ఆనాటి తొలి వలసదార్లు స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం నూపిన ఆరాటానికి కూడా ఈ పండుగ చిహ్నం.

రావణ సంహారోదంతం

భారత దేశంలో రాముడు రావణ సంహారం గావించి అయోధ్యకు తిరిగి వచ్చిమీదట మొట్టమొదటిసారి దీపావళి పండుగ జరుపుకున్నారు. ఇందులో గర్భితమైన భావం ముఖ్యమైంది. రావణుడు నిరంకుశ, నియంతృత్వాలకు, దౌష్ట్యానికి తిమ్నాం. అధర్మం ప్రబలి ఉన్నప్పుడు న్యాయం లభించదు. అటువంటి రాజ్యంలో ఎవరికీ క్షేమం ఉండదు. రావణాసురుని అనుచరులు జరిపిన దుండగాలు కూరాలను గురించి రోటి పాటలుగా పాడుకున్నారు. కథలుగా చెప్పుకొన్నారు. ఇటువంటి దౌర్భాగ్యపు పరిస్థితులలో శ్రీ రామచంద్రుడు తన విముక్తి సందేశంతో రంగంలో ప్రత్యక్షమైనాడు. నిరంకుశపు క్రూర శక్తులను జయించి రాముడు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు నెలకొల్పినాడు. అంతటితో తీరలేదు. శ్రీ రాముడు తన దివ్య సందేశాన్ని ఆ నియంత రాజ్యంలోకి కూడా తీసుకువెళ్ళి అక్కడి ప్రజలకు సైతం దుష్ట పరిపాలననుంచి విముక్తి కల్గించారు.

దౌష్ట్యంపైన సౌమ్యపు విజయానికి, నిరంకుశత్వం పైన స్వేచ్ఛ విజయానికి, మౌఢ్యం పైన విజ్ఞత విజయానికి నియంతృత్వంమీద ఉదారపాలన విజయానికి ఒక్క మాటలో సమస్త దుష్ట శక్తులమీద శిష్ట శక్తుల విజయానికి పరమ చిహ్నంగా దీపావళి పండుగ జరుపుకొంటున్నారు. ఇదేవిధంగా ఒక చిన్న వలసదారుల బృందం స్వేచ్ఛాస్వేషకుల బృందం ఇట్టివే. అనేక దుష్ట శక్తులపై సాధించిన విజయానికి చిహ్నంగా అమెరికాలో థ్యాంక్సు గివింగ్ పండుగ జరుపుకున్నారు. ఆ తొలి యాత్రికుల వారసులు తమ దేశాన్ని ప్రజాస్వామ్య, ప్రబుద్ధతలకు పీఠంగా సరదిద్దుకోవాలన్న నిరంతరోద్యమానికి చిహ్నంగా ఈ పండుగ జరుపుకొన్నారు.

——

ఖమ్మంజిల్లాలో మైనర్ ఇరిగేషన్ పనులు

ఖమ్మం, నవం 28

ఇల్లెందు, ఖమ్మం, మధిరతాలూకాలలో లక్షా 25 వేల రూపాయల ఖర్చుతో కూడిన 25 మైనర్ ఇరిగేషన్ పనులు భారతసేవక సమాజ్‌కు అప్పగించ బడినవి. ఆ పనులు భారత సేవకసమాజ్ పర్యవేక్షణలో అమలు జరుపబడుతున్నవి. ఖమ్మం జిల్లాలో మైనర్ ఇరిగేషన్ పనులకు మొత్తం— 10లక్షలు మంజూరి చేయబడింది.

.....

అర్చకులకు శిక్షణ

యాదగిరిగుట్ట, నవంబర్ 29

యాదగిరి దేవస్థాన కమిటీవారు ఆంధ్రప్రదేశ్‌లోని విష్ణుదేవాలయాల అర్చకులకు పాంచరాత్ర శాస్త్రోక్త రీతిగా ఆలయ నిత్యార్చనా పద్ధతులను ప్రబోధించుటకు మూడు మాసములకు 5 గురి అర్చకులకుగాను ఈనెల 18 వ తేదీనుండి త్రైమాసిక అర్చక శిక్షణా తరగతులను దేవస్థాన కమిటీ నిర్వహిస్తున్నదని దేవస్థాన కార్యనిర్వాహకుడు మా విలేఖరికి తెలిపాడు.

గ్రామాలను విభజిస్తున్న

(1 వ పేజీ తరువాయి)

వనిపాకలయందు

ఇదే తాలూకా వనిపాకల గ్రామంలో పంచ్ కమిటీ సభ్యునికి మరో రైతుకు బియ్యం మరలవద్ద పేచీవచ్చినందున ఉభయుల బియ్యపు మరలకు ప్రభుత్వంచే సీలువేయబడినది. కొన్ని రోజుల తదుపరి పంచ్ కమిటీ సభ్యుడు తన బియ్యపుమర సీలు విప్పినాడని రెండవ బియ్యపు మర రైతు ప్రభుత్వ అధికారులకు నివేదించగా విచారణ జరుగుచున్నదట.

ఫిబ్రవరికి 60వ తారీఖు!

ఇదే తాలూకా చిట్యాల గ్రామ పంచాయతీ కమిటీ అధ్యక్షులు ప్రభుత్వానుమతిని పొందకుండా ఒక భవన నిర్మాణము చేయుచున్నాడని ఒకరు నల్లగొండ తహశీల్దార్, జిల్లాకలెక్టర్‌లకు వినతిపత్రములు సమర్పించినటుల తెలుస్తున్నది. స్థానిక పంచ్ కమిటీలోని కొందరు సభ్యులు ఒక ప్రభుత్వ నియమిత సభ్యునిపై అవిశ్వాస పత్రమును తయారుచేసి అధ్యక్షులకు అందచేసిరి, ఆ పత్రమును అధ్యక్షులు 1958—60వ ఫిబ్రవరి రోజున ధృవీకరించిరి. సభ్యులుకూడా ఆ అవిశ్వాస పత్రాన్ని 80వ ఫిబ్రవరి రోజునవే లిఖించినారట, ఈ పరికొత్త తేదీతో కమిటీ సభ్యునికి ఉన్నత కార్యాలయాలకు ఆ పత్రములను అందచేసినందున అవిశ్వాసమునకు గురైనసభ్యుడు నల్లగొండ మున్సిఫ్ మేజస్ట్రేట్ కోర్టులో పంచ్ కమిటీపై ఛార్జి వేయగా విచారణ జరుగుచున్నది.

చిట్యాల కమ్యూనిటీ హాలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి 14-10-58నాడు చిట్యాలలో "సంజీవి నగర్" కాలనీకి ప్రారంభోత్సవము జరిపిన విషయం పాఠకులకు విదితమే - ఈ హరిజన కాలనీ మధ్యలో కమ్యూనిటీ హాలుకు ఆంధ్రప్రదేశ్ హోంశాఖామాత్యులు శ్రీ కె. వి. రంగారెడ్డి శంకుస్థాపన చేశారు కాని ఈ కాలనీ మధ్యలో కమ్యూనిటీ హాలు నిర్మాణము స్థానిక పంచ్ కమిటీ వారికి ఇష్టంలేక 40 మందికి మించని ఒక సలహా సంఘాన్ని ఏర్పాటుచేసి శంకుస్థాపన చేయింపబడిన ప్రాంతాన్ని విడచి వేరొక ప్రాంతంలో నిర్మాణం సాగిస్తున్నారట.

ట్రావెలర్స్ బంగాలో ఆఫీసు

ఇచట ఒక ట్రావెలర్స్ బంగ్లా బాటసారుల విశ్రాంతికొరకు దాదాపు 80 సంవత్సరాలకు పూర్వం నిజాం ప్రభుత్వము లోకల్ ఫండ్‌శాఖచే నిర్మింపబడియుండెను. ఈ ట్రావెలర్స్ బంగ్లాలో పంచాయతి కమిటీవారు సంవత్సరము క్రితంనుండి వారి ఆఫీసు ఏర్పరచుకొన్నారు. ఇందువలన వచ్చిపోయే బాటసారులకు ఇబ్బందిగా ఉంటున్నట్లు కూడా తెలుస్తున్నది. ఈ ట్రావెలర్స్ బంగ్లాలో కమిటీ ఆఫీసుకుఆంధ్రప్రదేశ్ స్థానికస్వపరిపాలన శాఖామాత్యులు 14-10-58న ప్రారంభోత్సవము జరిపారు.

నారాయణపురం పంచాయతి కమిటీ కార్యకలాపాలు

నారాయణపురము నల్లగొండ తాలూకాకు చెందిన అతి పురాతనమైనగ్రామము. స్థానికజనాభా ఇంచుమించు 5000 నల్లగొండ తాలూకాలో మొదటి పంచు కమిటీ ఇచ్చటనే నెలకొల్పబడినది. రెండవ తూరి ఎన్నికలలో ఏడుగురు ఎలక్టెడ్ మెంబర్లతో, ముగ్గురు నామినేట్ మెంబర్లతో పంచాయతి కమిటీ స్థాపించబడ్డది.

కాని సభ్యులలో అభిప్రాయ భేదాలు యేర్పడుట మూలమున అధ్యక్షులతోసహా అయిదుగురు సభ్యులుకూడా తమ సభ్యత్వాలకు రాజీనామాలను కలక్టరుకు సమర్పించారు. ఆ రాజీనామాలను ఆమోదించవలసి నదిగా ప్రభుత్వము పంచాయతీ కమిటీని ఆదేశించినదట. కాని ఇంతవరకు ఆ రాజీనామాలను కమిటీ ఆమోదించలేదని తెలియుచున్నది.

మిగతా అయిదుగురు సభ్యులచే నిర్వహించబడుచున్న పంచాయతీ కమిటీ చర్యలు ప్రజలకు నచ్చకనో, మరియే కారణముచేతనో, స్థానిక గ్రామవాసులు 490 మంది సంతకాలు గల మహజరునామా నొకదానిని నల్లగొండ జిల్లా కలెక్టరుకు స్థానిక స్వపరిపాలనామాత్యులకు. ఇతర ఉన్నతాధికారులకు అందజేశారట.

స్థానిక గ్రామాధికారి 17-10-58వ తేదీన జిల్లా కలెక్టరుకు పంచాయతీ కమిటీ ప్రెసిడెంటు ఫజక్నుమా అని పిలువబడు ఒక పురాతన కట్టడపు ద్వారములను పెకిలించి కమిటీ భవనానికి వాడుకుంటున్నట్లు ఒక రిపోర్టు ఇచ్చినారట. ఆ రిపోర్టుపై తహశీల్దారు పంచాయతీ కమిటీని పైచర్యలకు సంజాయిషీ ఇవ్వవలసినదిగా ఆజ్ఞాపించినట్లు తెలుస్తున్నది. మహజరునామా మోసముతో చేయబడినట్లు ఒక పత్రికలో ఒకవార్త ప్రచురించబడినదట. కాని యీ విషయములో 14-11-58 నుంచి మూడు రోజులు విచారణ పల్పిన నల్లగొండ పంచాయతీ కమిటీల డివిజనల్ ఇన్‌స్పెక్టరు ఒక సుదీర్ఘమయిన నివేదికను కలెక్టరుకు అందజేశారు.

బంట్వారంలో అక్రమాలు

బంట్వారము గ్రామమందు [తాలూకా విశాఖాపాడు] మాలీ పటేలు, పంచాయతీ కమిటీ అధ్యక్షుడు ఒక్కరే అయినందున పైగా ఆయన ధనవంతుడు అయినందున పీడ ప్రజలపై కఠోరముగా వ్యవహరించుచున్నారని అధ్యక్షుని పాలన గ్రామ సర్వాధికారిగా వ్యవహరిస్తుంటారనీ వీరికి సహాయముగా మరొక అధికారి కుటుంబము [తండ్రి సలహాదారుడు, కొడుకు పంచాయతీ కార్యదర్శి] అండగాఉంటున్నారనీ ఒట్టారంనుండి శ్రీకె. నారాయణరెడ్డి అను వారు మాకొక లేఖద్వారా తెలియజేస్తున్నారు.

వీరంతా సాహుకారులుగా వ్యవహరిస్తూ ఇచ్చిపుచ్చుకొనుటలో దౌర్జన్యాలు సాగిస్తున్నారట.

మునుపు వీరి దౌర్జన్యాలకు ఒక పీడ కుటుంబము మానప్రాణాలు కూడా కోల్పోయి వేరే గ్రామములో పొట్టగడుపుకొంటున్నట్లుకూడా ఆయన వ్రాశారు.

చట్టప్రకారము పంచాయతీ అధ్యక్షుడే గ్రామ మాలిపటేలుగా వ్యవహరించరాదు. పంచాయతీ కార్యదర్శి గ్రామములో శాశ్వత నివాసం చేయవలెను. ప్రభుత్వము నియమించిన పంచులకు తప్ప కమిటీలో ఇతరులకు ఎట్టి అధికారాలు ఉండవేరవు. కాని బంట్వారంలో యీ చట్టం ఎందుకూ కొరగాని పరిస్థితుల్లో ఉన్నదని తెలుస్తున్నది.

.....

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు డిసెంబరు 4 వరకు నగరంలోనే ఉండి ఆపైన మద్రాసు మీదుగా వెల్లూరు వెళ్ళుతారు. డిసెంబరు 11కు ఆయన ఢిల్లీ చేరుతారు.

——

14 వ సంయుక్త వారము

ఆర్ ఆర్. పిక్చర్సువారి

కొత్తపరాయనికథ

దైవేచ్ఛ...రామన్న

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, రమణారెడ్డి, గిరిజ, కన్నాంబ

అలంకార్ సికింద్రాబాద్.
రీగల్ హైద్రాబాద్.
ఆటలు: 6-0, 9-30గం॥
లక్ష్మి వరంగల్.
తీరందాజ్- కరీంనగర్.
నవాబ్- ఖమ్మం.
తదుపరి మార్పు:-
మోహన్ - నిజామాబాద్.
[కర్నాటకఫిల్మ్స్ విడుదల]
(Trupix)

12 వ మహత్తర సంయుక్త వారము

భార్య, భర్త, వారి పసిబాలుని యొక్క విచిత్రమైన గాథ.

అనుపమాచిత్రా వారి "తలాఖ్"

తారాగణం:- రాజేంద్రకుమార్, కామినీకాదమ్, రాధాకృష్ణన్, బాలనటుడు : అశ్విన్.

దర్శకుడు: మహేష్‌కౌషల్. సంగీతం: సి. రామ్